




## నాలుగవ రోజు శాస్త్రోక్తంగా సాగిన రాపత్తు ఉత్సవం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 27, డిసెంబర్ 2023 16 పేజీలు




## వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు

# అమలు చేస్తాం

ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్లు దోచుకున్నారు

తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మిగిల్చారు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శలు

సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి తీరుతాం

ప్రగతి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

పేదవాడి గుమ్మం వద్దకే ప్రభుత్వ ఫలాలు

ఇది ప్రజా ప్రభుత్వం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మీడియాతో మంత్రులు


2 లో..


**ఖమ్మం,డిసెంబర్ 26, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల్లో 6గ్యారంటి పథకాలను అమలు చేసి చూపిస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని అప్పులమయంగా తయారు చేసిందని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజా పాలన అమలుపై ఖమ్మం కలెక్టరేట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశం అనంతరం మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్బంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందే విధంగా ప్రజా పాలన కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రాజెక్టు



# నేడు సింగరేణి ఎన్నికలు

ఓటుహక్కును వినియోగించుకోనున్న

39,773 మంది కార్మిక ఓటర్లు

బరిలో 13 యూనియన్లు

11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాలు

ఏర్పాట్లు పూర్తి చేసిన యాజమాన్యం

ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం

5 గంటల వరకు పోలింగ్

ఆ తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ


2 లో..


# యాక్సిస్ బ్యాంకులో ఇంటి దొంగలు

సత్తుపల్లిలో

రూ. 1 కోటి లూటీ

వినియోగదారుల ఖాతాల

నుండి సిబ్బంది చేతివాటం

నలుగురిపై కేసు నమోదు

ఆందోళనలో

వినియోగదారులు





## ఏఐటీయూసీ గెలుపుతోనే సింగరేణికి, కార్మిక వర్గానికి మనుగడ

- సర్కార్, యాజమాన్య తొత్తు సంఘాలు సింగరేణికి ప్రమాదకరం



# వంద రోజుల్లో ఆరు గ్యారంటీ అమలు చేస్తాం


**(మొదటి పేజీ తరువాయి..)**

పేరుతో రూ. లక్షల కోట్లు దోపిడీ చేశారని, ఈ రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ప్రజల ముంగిటకుతీసుకువెళ్ళామని అందులో భాగంగానే ఈ నెల 28 నుండి జనవరి 6వరకు గ్రామాల వారీగా ప్రతి గడపకు ఈ పథకాలు అందే విధంగా ధరఖాస్తుల స్వీకరణ చేయబోతున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టుల నిర్మాణాల పేరుతో రూ. 1.40లక్షల కోట్లను దారి మళ్ళించాలని, మేడిగడ్డ ప్రాజెక్టు మాస్టే వారు చేసిన నిర్వాహకం ప్రజలకు తెలుస్తుందన్నారు. పోరాటాల ఖమ్మం జిల్లా గడ్డను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లా డుతూ.... జిల్లాల కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రం నలుమూలల ప్రధాన రహదారుల నిర్మాణ పనులు పూర్తి చేసి తీరుతామని, నాగపూర్ నుంచి అమరావతి వరకు, ఖమ్మం నుంచి రాజమండ్రి వరకు కోదాడ నుంచి కొరవి వరకు ఇలా అన్ని వైపులా జాతీయ రహదారులు పూర్తి చేసుకునే బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని ఆ దిశగా అభివృద్ధి జరుగుతుందని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇతర మంత్రులతో కలిసి సమన్వయంతో ఈ రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉంచుతామని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసామని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి తీరుతామని, ఇప్పటికే 2గ్యారంటీ పథకాలను అమలు చేశామని, మిగతావి 100రోజుల్లోపే అమలు చేసి చూపిస్తామని అన్నారు. పేదవాడి ప్రతి గుమ్మం వద్దకు సంక్షేమ ప్రభుత్వ పథకాలు అందజేయటం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఈ నెల 28 నుండి ప్రతి గ్రామంలోనూ మున్సి పాలిటీలలోనూ అన్ని ప్రాంతాలలోను ప్రజల నుండి నేరుగా ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని, 100 కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేసి ఎక్కడ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి ధరఖాస్తును స్వీకరిం చబోతున్నామని, స్వీకరించిన ప్రతి ధరఖాస్తుకు నేరుగా లబ్దిదారునికి రశీదులు అందజేస్తామని వివరించారు. మొక్కుబడి కార్యక్రమం కాకుండా ప్రజలు మెచ్చే విధంగా ముందుకు వెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల అనుసారం ఈ రాష్ట్రాన్ని అగ్రగామిక అభివృద్దిలో ముందు ఉంచుతామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 6లక్షల కోట్లు అప్పులు చేసిందని, 24గంటల కరెంటు అంశంలో గత ప్రభుత్వం సొల్లు స్లోగన్ ఇచ్చిందని దానిని ప్రజలు ఎవరు పట్టించుకోలేదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ప్రభుత్వ పథకాలు అందాల అన్నదే తమ అభిమతం అని ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెలుతుందన్నారు.

## క్రిస్టమస్ సందర్భంగా
# నూతన వస్త్రాలు పంపిణీ

**మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



కుల మతాలు కాదు మానవత్వం ముఖ్యమని, పదవి, అధికారం ఉన్నా లేక పోయినా స్థానిక ప్రజలే ముఖ్య మని కుల, మతాలకు అతీతంగా వారి పండుగలకు సంప్రదా యాలకు విలువనిస్తూ అందరూ తనవాళ్లుగా భావించి వారికి తనవంతు సహాయాన్ని కొన్ని సంవత్సరాలుగా స్నేహ శీలి 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్ కొనసాగిస్తున్నారు. వారికి తనవంతు సహాయాన్ని పారిశుధ్య కార్మికులకు, పేదలకు నూతన వస్త్రాలు, కొంత ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపి నిరుపేద క్రైస్తవులకు నూతన వస్త్రాలను అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. తన జీవితం ప్రజాసేవకే అంకితం అని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు నంబి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సింగరేణి గుర్తింపు ఎన్నికలు

**కొత్తగూడెం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:**

సింగరేని సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల కోసం సర్వం సిద్ధమైంది. ఈ నెల 27వ తేదీన (బుధవారం రోజే) కేంద్ర కార్మికశాఖ వారి ఆధ్వర్యంలో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం అన్ని ఏరియాల్లో 39,773 మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. సింగరేణిలో మొట్టమొదటి సారిగా 9.9.1998 సంవత్సరంలో, చివరగా 5.10.2017న గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు ఏడో దఫా జరుగుతున్న గుర్తింపు ఎన్నికల ప్రక్రియలో మొత్తం 13 యూనియన్లు ఎన్నికల్లో పోటీ పడుతున్నాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా కంపెనీలోని 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

| ఏరియా | పోలింగ్ కేంద్రాలు |
|---|---|
| కార్పోరేట్(హైదరాబాద్) | 04 |
| కొత్తగూడెం ఏరియా | 06 |
| ఇల్లెందు ఏరియా | 03 |
| మణుగూరు ఏరియా | 07 |
| రామగుండం1 ఏరియా | 11 |
| రామగుండం2ఏరియా | 06 |
| రామగుండం3 ఏరియా | 06 |
| భూపాలపల్లి ఏరియా | 09 |
| బెల్లంపల్లి ఏరియా | 05 |
| మందమర్రి ఏరియా | 11 |
| శ్రీరాంపూర్ ఏరియా | 15 |

ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల పద్ధతిలోనే నిర్వహించడం జరుగుతుంది. పోలింగ్ సిబ్బందిని, పోలీస్ సిబ్బందిని, కౌంటింగ్ సిబ్బందిని ఆరు జిల్లాల కలెక్టర్ల కార్యాలయం వారు ప్రతిపాదించిన రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖలనుంచి నియమించడం జరిగింది. ఈ నెల 23వ తేదీన పోలింగ్ సిబ్బందికి, కౌంటింగ్ సిబ్బందికి కొత్తగూడెం, రామగుండం, మందమర్రి, భూపాలపల్లిలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను ఆయా జిల్లాలకు సంబంధించిన ఆర్‌డీవో స్థాయి అధికారి, కేంద్ర కార్మిక శాఖ నుంచి రీజినల్ లేబర్ కమీషనర్, అసిస్టెంట్ లేబర్ కమీషనర్, లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి నిర్వహించారు. బుధవారం జరిగే ఎన్నికలను కేంద్ర కార్మికశాఖకు సంబంధించిన అధికారులు మొతతంం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇక ఆయా జిల్లా కలెక్టర్లు నియమించిన ఆర్డీవో స్థాయి అధికారులు, తహసీల్దార్లు తగినంత పోలీస్ సిబ్బంది కూడా కంపెనీ వ్యాప్తంగా ఆరు జిల్లాల్లో జరుగుతున్న కార్మిక సంఘాల ఎన్నికలు సాఫీగా జరిగేలా చూసేందుకు సన్నద్ధంగా ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఓటింగ్‌లో పాల్గొనే ఉద్యోగులు ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకొని ఓటు వేయాలని సూచిస్తున్నారు.

## దత్తాత్రేయుని ఆలయంలో మంత్రి
# శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు

కాటారం, డిసెంబర్ 26, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో దత్తాత్రే యుని ఆలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసన సభ వ్యవ హారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ధన్వాడ గ్రామంలో వారం రోజులుగా నవరాత్రి ఉత్సవాలు కొన సాగు తున్నాయి. సోమవారం సాయంత్రం స్వామివారి ఊరేగింపును నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు హుటాహుటిన హైదరాబాద్ వెళ్లారు. అనంతరం మంత్రి సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు దంపతులు సైతం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

**తెలంగాణ కాలనీలో మురుగు కాల్వల సమస్యలు పరిష్కరించండి**

**హామీలను పక్కాగా అమలు చేస్తాం**

**మంత్రి కొండా సురేఖ**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పేదింటి ఆడపడుచుల పాలిట వరమని, అందరూ సద్విని యోగం చేసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అబ్బాస్ ఫంక్షన్ హాల్‌లో పలు డివిజన్ల వారీగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో పాల్గొన్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొని కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సుమారు 278 చెక్కులు, 2 కోట్ల 78 లక్షల 38 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లిళ్లకు తాము ఉన్నామని భరోసా ఇస్తూ ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. గతంలో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే అప్పు చేసి పెళ్లి చేయాల్సి పరిస్థితి ఉండేదని, ఇపుడు ఆ పరిస్తితి లేదని, ఆడపిల్లల తల్లిదండ్రులతో భరోసాతో మనోధైర్యంతో బతకవచ్చని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు మంత్రిని కావచ్చు కాని వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలకు శాసన సభ్యులుగా ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీల అమలు కార్యక్రమం వేగంగా ముందుకు పోతున్నామన్నారు. ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన కొనసాగుతుందని, ఈ ఆరు గ్యారంటీల అవసం మైన మీ సమస్యలపై అధికారులు గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారో వాటింపు ద్వారా తెలియజేస్తారని, ఆ గ్రామ సభలో తీసుకున్న దరఖాస్తుల ఆధారంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వ పథకాలు అంది స్తామని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ కాలనీలో మురుగు కాలువ సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధి కారులను ఆదేశించారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 42వ డివిజన్‌లోని తెలంగాణ కాలనీని మంత్రి సందర్శించి క్షేత్ర స్థాయిలో మురుగు కాలువ సమస్యను పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి కాలనీ మ్యాప్‌ను పరిశీలించి అధికారులు, కాలనీ వాసు లతో సమస్య గురించి చర్చించారు. కాలనీలో మంజూరు చేసిన బిల్డింగ్ పర్మిషన్లను పున: పరిశీలించి సమస్యను పరిష్కరించి పక్షం రోజుల్లో మురుగు కాలువ నిర్మాణ శంకుస్థాపనకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అడిషనల్ డైరెక్టర్ వెంకన్న, పట్టణ ప్రణాళిక ఇంజనీరింగ్, విద్యుత్ సంబంధిత శాఖల అధికారులు, కార్పొరేటర్లు బస్వ రాజు కుమారస్వామి, మరుపల్ల రవి, పోశాల పద్మ, గుండు చందన, పూర్ణచందరన, కావేటి కవిత, చింతాలకు అనిల్, సురేష్ జోసి, గుండేటి నరేందర్, తహసీల్దార్లు ఇక్బాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారులు ఆదివాసీల పోడు
# భూముల జోలికి రావద్దు

**-ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ**

**-ములుగు జిల్లా అధ్యక్షుడు కోర గట్ల లక్ష్మణ్ రావు**

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూముల జోలికి అటవీ శాఖ అధికారులు రావద్దని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కోరగట్ల లక్ష్మణరావు సమావేశంలో తెలిపారు. అలాగే కన్నాయిగూడెం మండలం బోరు గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి అటవీ హక్కుల చట్టం 2005 ప్రకారం ఆర్ఓఆర్ఎఫ్ఆర్ పట్టా కలిగి ఉన్నప్పటికీ ఆ భూమిని సాగు చేసుకుంటు న్నప్పటికీ అటవీశాఖ అధికారులు అడ్డుపడడం సరికాదని అన్నారు. అలాగే ఆ భూమిలో గిరి వికాస పథకం ద్వారా ఐటీడీఏ నుండి బోరు వేయించుకొని సాగు చేసుకుంటున్నప్పటికీ అటవీ శాఖ అధికారుల బోరు పైపులు పగల గొట్టి అందులో రాళ్లు వేసి ధ్వంసం చేశారని అటవీ శాఖ అధికారులపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఈ సంఘటనను తుడం దెబ్బ సంఘం పక్షాన తీవ్రం గా పరిగణిస్తూ ఖండిస్తున్నామని అన్నారు. అటవీ శాఖ అధికారులు ఆదివా సీలపై దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. అటవీ శాఖ అధికారులు ఆదివాసీలపై దౌర్జన్యంగా దాడులు చేస్తే తుడెం దెబ్బ సం ఘం ఊరుకోదని, ఆదివాసీ సమాజాన్ని కలుపుకొని అడవి శాఖ అధికా రులపై పోరాటం చేస్తామని అన్నారు. ఏజెన్సీ పరిధిలోని ఆదివాసీ సమాజం ప్రజలు యువత ఉద్యోగులు మేధావి వర్గం అటవీ శాఖ అధికారులపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. పోడు భూముల సమస్యపై ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ముందు ఉండి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజ నారాయణ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీదత్తాత్రేయ జయంతి వేడుకలు

<u>వైరా,డిసెంబర్26,ప్రభాతవార్త:</u> వైరా సాయిబాబా మందిరంలో అయ్యప్ప హరిహర క్షేత్రంలో శాంతినగర్‌లో ఉన్న వేద పాఠశాల నందు శ్రీదత్తాత్రేయ వేడుకలు ఘనంగా జరిగాయి. వేద పాఠశాల నందు రుద్రాభిషేకం గురు వందనం చేశారు. సాయిబాబా మందిరంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దత్తాత్రేయునికి మహిళా భక్తులు పాలాభిషేకం నిర్వహించారు. మార్గశిర పౌర్ణమి సూర్యోదయం కంటే ముందే నిద్ర లేచి స్నానం చేసి స్వచ్ఛమైన బట్టలు ధరించి దీక్షను ప్రారంభించారు. ప్రతిష్టించి ఉన్న దత్తాత్రేయుని విగ్రహానికి తిలకంతో పూజలు మొదలుపెట్టారు. స్వామి





వారికి పసుపు పువ్వులు పసుపు వస్తువులు సమర్పించారు. శ్రీదత్తాత్రేయ జయంతిని మార్గశిర శుక్ల పౌర్ణమి నాడు జరుపుకుంటారు. వేద పాఠశాల అర్చకులు విశిష్టతను బాబా మందిరం ప్రధాన అర్చకులు ప్రసాద్‌శర్మ వివరంగా దత్తాత్రేయ జయంతి గురించి భక్తులకు వివరించారు. త్రిమూర్తులు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల స్వరూపులు దత్త అనే పదానికి సమర్పించిన అని అర్థం ఉంది. త్రిమూర్తులు అతి మహర్షి, అనసూయ దంపతులకు పుత్రుడి రూపంలో తమను తామర సమర్పించుకున్నారని కావున అతడికి దత్త అని పేరు వచ్చిందని ఆత్రి కుమారుడు కాబట్టి తన పేరు ఆత్రేయ అయిందని తెలిపారు. పురాణాల స్వరూపమే దత్తాత్రేయ స్వామి వారి దత్త రూపం అసాధారణమైందని తెలిపారు. దత్తాత్రేయుని పూజించడం వలన సకల దోషాలను తొలగిపోయి కోరికలు నెరవేరుతాయి అని తెలిపారు. సంతానం కోసం ఎదురుచూసే వారికి దత్తాత్రేయుని ఆరాధించడం వలన శుభప్రదంగా ఉంటుందని అన్నారు. దత్తాత్రేయుని పూజించిన వారికి జీవితంలో సుఖసంతోషాలు లభిస్తాయని సకల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. శిరిడి సాయిబాబా మందిరంలో మహిళలు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. మందిర కమిటీ వారి ఆధ్వర్యంలో మహిళల కోసం పూలు, పండ్లు, పాలు ఏర్పాట్లు చేసి వారి పూజలు నిర్వహించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. భక్తులు ఆలయ కమిటీ చైర్మన్



పొడపాటి నాగేశ్వరరావు, ట్రెజరర్ లగడపాటి బోసు, తల్లపురెడ్డి గోపాలకృష్ణరెడ్డి, మాదినేని దుర్గాప్రసాద్, మిద్దె సుబ్బారావు, చిట్యాల పుల్ల్య, భక్తుల ఏర్పాట్లు చేశారు. మహిళా భక్తులు మాదినేని సునీత, మాదినేని నాగరాణి, మిట్టపల్లి రాజ్యలక్ష్మి, కన్నదారి హనుమాయమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.


# యాక్సెస్ బ్యాంకులో ఇంటి దొంగలు

## -సత్తుపల్లిలో రూ. 1 కోటి లూఠీ-వినియోగదారుల ఖాతాల నుండి సిబ్బంది చేతివాటం

### -నలుగురిపై కేసు నమోదు

### -ఆందోళనలో వినియోగదారులు

<u>సత్తుపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:</u> ప్రజల సొమ్ముకు రక్షణ కల్పించాల్సిన సిబ్బందే చేతివాటం ప్రదర్శించి వినియోగదారుల ఖాతా నుండి కోటి రూపాయల మేర లూఠీ చేసిన ఘటన సత్తుపల్లి పట్టణంలోని యాక్సెస్ బ్యాంకులో వెలుగు చూసిన ఘటన పూర్వపరాలు స్థానిక సీఐ జె. మోహన్ బాబు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. .... పట్టణంలోని ఎన్‌విఆర్ కాంప్లెక్స్‌లో కొనసాగుతున్న యాక్సెస్ బ్యాంకులో వినియోగదారులు డిపాజిట్ల రూపేనా కరంట్ ఎకౌంట్స్, ఓడీల రూనేనా, జనరల్ అకౌంట్స్ రూపేనా జమ చేసుకున్న డబ్బులను బ్యాంకులో పని చేస్తున్న సిబ్బంది జల్సాలకు, క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటు పడి వినియోగదారుల ఖాతాలపై కన్నేసి వీరి పేర్లతో పాటు ఓ ఉద్యోగి భార్య ఎకౌంట్‌లోకి లక్షలాది రూపాయల నిధులు ట్రాన్స్‌ఫర్ చేసి ఖాజేశారని ఆ బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. బ్యాంకులో నిధుల స్వాహా విషయం జరిగి నెల




జరిగినప్పటికీ వినియోగదారులు బ్యాంకులో తెలుసుకునే వరకు వారు ఎవరికీ చెప్పక పోయేటప్పటికి బ్యాంకు అధికారులను బాధితులు నిలదీయడంతో మీ డబ్బులకు బ్యాంకు గ్యారెంటీ ఇస్తుందని, కాగితాలు రాసి ఇచ్చి గోప్యంగా ఉంచడంతో వినియోగదారులలో ఒకింత భయం, ఆందోళన నెలకొంది.

**మేనేజర్ ఫిర్యాదుతో నలుగురిపై కేసు నమోదు :**

వినియోగదారులు వివిధ ఎకౌంట్ల పేరుతో దాసుకున్న డబ్బులను అక్రమంగా డ్రా చేసుకున్నారని, యాక్సెస్ బ్యాంకు మేనేజర్ నాగరాజు సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

డిప్యూటీ మేనేజర్ ప్రశాంత్, అసిస్టెంట్ మేనేజర్ సైదులు రెడ్డి, ఈయన స్వప్న , మరో ఉద్యోగి చెన్నారావు కోటి రూపాయల పైగా డబ్బులు డ్రా చేసి వాడుకున్నారని మేనేజర్ నాగరాజు ఫిర్యాదు చేయడంతో పై నలుగురిపై 409, 420, 468, 471 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్‌బాబు తెలిపారు. బ్యాంకులో డబ్బులను బాధ్యత గల ఉద్యోగులే కాజేశారని,పత్రికల్లో రావడంతో సత్తుపల్లి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వినియోగదారుల్లో అందోళన నెలకొంది తాము దాచుకున్న డబ్బులు ఉన్నాయో లేదోనని గత రెండు రోజుల నుండి బ్యాంకుకు వచ్చి తమ ఖాతాలను పరిశీలించుకునే పనిలో నిమఘ్నయమయ్యారు. ఈ బ్యాంకులో లక్షలాది రూపాయలు వినియోగదారుల ఖాతా నుండి డ్రా చేసుకున్న విషయం వాస్తవమేనని ఇ ందుకు సంబంధించిన బాధ్యులు పై నలుగురిపై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని యాక్సెస్ బ్యాంకు మేనేజర్ నాగరాజు మంగళవారం ప్రభాతవార్తకు చెప్పారు. డిపాజిట్‌దారుల డబ్బుకు బ్యాంకు గ్యారెంటీ ఇస్తుందని, వారి డబ్బు ఎక్కడికీ పదని, పోలీసులకు ఫిర్యాదు చేశామని, సిబ్బంది నుండి రికవరీ చేస్తారని మనేజర్ నాగరాజు బరోసా ఇచ్చారు.

## IO రోజులలో ముగుస్తున్న గడువు..!

<u>కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:</u> నూతన ఓటర్ల నమోదుకు ఎన్నికల అధికారులు జనవరి 5వరకు అవకాశం కల్పించారు.కామేపల్లి మండలంలో 1-1-2024లోపు 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు బీఎల్వోల వద్ద ఆఫ్‌లైన్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చునని, వచ్చే నెల 6న అభ్యంతరాలను స్వీకరించి, తుది జాబితాను ఫిబ్రవరి 8లోపు వెల్లడిస్తారు.నూతన ఓటర్లకు, తప్పుల సవరణకు ఇదొక చక్కటి అవకాశం కొద్ది రోజుల్లో రాష్ట్రంలో సర్పంచ్, లోకసభ ఎన్నికలు జరగను

న్నాయి.కాగా కామేపల్లి తహాశీల్దార్ చల్లూరి సుధాకర్ ఇప్పటికే ఓటర్ల నమోదుపై బీఎల్వోలకు మండల కేంద్రమైన కామేపల్లిలో శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహించారు.



## నేరాలు-దారుణాలు

## అనాధ వృద్ధ మహిళకి అంత్యక్రియలు



<u>ఎర్రుపాలెం,డిసెంబర్ 26, ప్రభాతవార్త :</u> ఎర్రుపాలెం మండల కేంద్రం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో మహబూబాబాద్ జిల్లాకు చెందిన పుష్ప అనే మహిళ గత 30 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో యాచకురాలుగా జీవిస్తూ మనోవికలాంగుడికి జన్మనిచ్చింది. ఆ మతిస్థిమితం లేని పిల్లవాడిని 20సంవత్సరాల వరకు సాది వయోభారంతో సోమవారం మృతి చెందింది. దిక్కులేని మతిస్థిమితం లేని ఆ పిల్లవాడికి గ్రామ సర్పంచి సహాయంతో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్‌కుమార్, రాజీవ్‌గాంధీ, బాబురావు, జనార్ధన్, అదిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభలను విజయవంతం చేయండి




<u>కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:</u> కామేపల్లి మండల పరిధిలోని 24 గ్రామ పంచాయితీలలో ఈ నెల 28 నుండి జనవరి 6వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేయనున్న 6గ్యారంటీ స్కీంలపై అర్హులైన వారి నుండి ధరఖాస్తులను స్వీకరించేందుకు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ చల్లూరి సుధాకర్, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డిలు మంగళవారం తెలిపారు.గ్రామ పంచాయితీ కార్యాలయంలో, రైతు వేదికలలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి రోజు 2టీంలు గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 28న టేకులతండా, గరిడేపల్లి, జోగ్గూడెం, లాల్యతండా, 29న రుక్కితండా, జాస్తిపల్లి, బాసిత్‌నగర్, కెప్టెన్‌బంజర, 30న బర్లగూడెం, మద్దులపల్లి, కొమ్మినేపల్లి, రైతు వేదిక, జనవరి 2న ముచ్చర్ల, ఊట్కూరు, సాతానిగూడెం, తాళ్ళగూడెం, 3న రామకృష్ణాపురం, నెమలిపురి, పింజరమడుగు, పాతలింగాల, 4న గోవింద్రాల, గోవింద్రాల బంజర, కొత్త లింగాల, పొన్నెకల్లు, 5న కామేపల్లి , జగన్నాధ్‌తండా పంచాయితీలలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు.అర్హులైన వారు 6గ్యారంటీ స్కీంల కొరకు గ్రామ సభల్లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పల్లెల్లో రాజకీయ సందడి షురూ....




<u>కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త:</u> ఇంకా గ్రామ పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానేలేదు.ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో...? స్పష్టత లేదు.బరిలో అభ్యర్థులెవరో తేలనేలేదు.ప్రచారం కూడా మొదలుపెట్టనే లేదు.కానీ కామేపల్లి మండల పరిధిలోని పంచాయితీల్లో ఎన్నికల వాతావరణం ఊపందుకుంది.గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల కోసం ఆశావహులు తమకు అనుకూలంగా మద్దతుగా నిలిచే వారిని ఓచోట చేర్చి సన్నాహక సమావేశాలు నిర్వహిస్తుండటం విశేషం.




# ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్టలో రెండవ రోజు పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీసంగమేశ్వర స్వామి శివాలయంలో ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండవ రోజు పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ముత్తాదువుల దంపతులచే ధాన్యాధివాసం, నవనేత జలాదివాసం, పుష్పాధివాసం, తదితర కార్యక్రమాలను అర్చకస్వాములు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. అనంతరం జ్యోతిర్లింగాల విగ్రహాలను పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగింపుగా నిర్వహించారు. ఇదిలా ఉండగా నెల 27వ తేదీ ఉదయం 11 గంటలకు 39 నిమిషాలకు శివుని యొక్క జన్మనక్షత్రం, శివ ముక్కోటి నాడు జ్యోతిర్లింగాల యంత్ర ప్రతిష్టాపన, పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. బుధవారం జరిగే ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్టా కార్యక్రమంలో ఆలయ పండితులు రాఘవశర్మ, యశ్వంత్‌శర్మ, నూతన శర్మ, రోజు శర్మ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని ఫుట్పాత్ వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఎండ తీవ్రతను తగ్గించే దానికోసం ఫుట్పాత్ వ్యాపారులకు లైన్స్ క్లబ్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ప్రెసిడెంట్ వై.సూర్యనారాయణ, కోశాధికారి జి.భరత్‌కుమార్, లయన్ మెంబర్స్ దాట్ల శ్రీనివాస్ రాజు, ఏగి వెంకటరమణ, బి.రంగారెడ్డి, పారెల్లి సంతోష్ కుమార్, ఎండూరి భద్రం, పంజా సునీల్ కాంత్, ఏం.సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తికి టీటీడీ డైరీ, కాలెండర్ అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం జ్యుడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వెంకటేశ్వర్లుకు టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి మంగళవారం టీటీడీ దయనందిని డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు. భద్రాచలంలో జడ్జి వెంకటేశ్వర్లును కలిసి టీటీడీ ప్రసాదాన్ని, డైరీని, క్యాలెండర్‌ను ఈ సందర్భంగా అందించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది పడిసిరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన సాఫీగా సాగేందుకు సహకరించాలి

**-సిఐ బి.రాజగోపాల్**

చర్ల ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే క్రమంలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఈనెల 28 నుండి జనవరి 6 వరకు మండలంలో ప్రజాపాలన పేరుతో నిర్వహించనున్న కార్యక్రమాలకు ఎటువంటి అవాంతరాలు కలిగించకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ బి.రాజగోపాల్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒ ప్రకటన విడుదల చేశారు. మండలంలోని వివిధ వర్గాల ప్రజలు ప్రభుత్వం అమలు చేయనున్న మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, చేయూత వంటి పథకాల ద్వారా లబ్ది పొందేందుకు గ్రామపంచాయతీల వారీగా ఏరాపటు చేసే కేంద్రాలలో నేరుగా వెళ్లి దరఖాస్తులను అందజేయాలని ఆయన సూచించారు. ప్రజాపాలన కార్యక్రమానికి ఆటంకాలు కలిగించడం గాని కార్యక్రమానికి వచ్చే వారికి ఇబ్బందులు కలిగించడం గాని అధికారుల విధులకు ఆటంకం కలిగించడం వంటి ఘటనలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

## ప్రజల సమస్యలపై టీడీపీ శ్రేణులు వినతిపత్రాలు సమర్పించాలి

**-టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ఈ నెల 28 నుండి ప్రజల వద్దకు వస్తున్నందున దుమ్ముగూడెం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు సమర్పించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆ పార్టీ దుమ్ముగూడెం మండలం అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. గత 15 సంవత్సరాల తరువాత ప్రజలలోకి ప్రభుత్వం వస్తున్నందున ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, అర్జీలను అధికారులకు అందించే క్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలకు సహకరించి ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని, పేద ప్రజలకు రేషన్‌కార్డులు, పెన్షన్‌లు, పోడు భూముల సమస్యలు, దళిత బంధు, సీతమ్మసాగర్ ప్రాజెక్టు ద్వారా భూములు కోల్పోయిన రైతాంగ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలని ఆయన టీడీపీ శ్రేణులను పిలుపునిచ్చారు.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సీపీఐ పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దుమ్ముగూడెం మండలం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నర్సాపురం గ్రామంలో రావులపల్లి నాగభూషణం స్మారకస్థూపం వద్ద సీపీఐ పార్టీ జెండాను మాజీ ఎంపీటీసీ అమరవాది శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, సీపీఐ నాయకుడు బొల్లోజు వేణు మాట్లాడుతూ .. ప్రజా పోరాట ఉద్యమంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రజల హృదయంలో ఎప్పుడు పదిలంగా ఉంటుందని అన్నారు. సీపీఐ పార్టీ ఆవిర్భవించి 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99వ వసంతంలో అడుగు పెడుతున్న సందర్భంగా మండలంలో ప్రతి గ్రామశాఖలో ఎర్రజెండాను ఆవిష్కరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీపీఐ పార్టీ పేదల పక్షాన ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వర్సా గౌరయ్య, చప్పిడి రామచంద్రరావు, కనుకు అర్జున్, కనుకు ముత్తయ్య, కనుకు నాగేష్, ఆల రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:



భారతకమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికి సిపిఐ డివిజన్ కార్యాలయంలో సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు అరుణపతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయనతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ.. ఈ పొద్దు ఉన్నంతకాలం ఎర్రజెండా రెపరెపలు ఉంటాయని అన్నారు. కమ్యూనిస్టులకు పదవులు, అధికారాలు ముఖ్యంకాదని, పేదల పక్షాన పోరాడటమే తమ ఎజెండా అన్నారు. పేద ప్రజల పక్షాన పోరాడేందుకు తుదిదాకా అలుపెరగని పోరాటాలు చేస్తామని చెప్పారు. ఎప్పటికీ ఎర్రజెండాను క్రిందపడనివ్వమని, పడదని చెప్పారు. నాటి నుండి నేటి వరకు ఉద్యమాలతో ప్రజల్లో చైతన్యాన్ని రగిలిస్తూ పెత్తందారులు, ప్రజావ్యతిరేకుల నడ్డి విరిస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తోందన్నారు. రాబోయే రోజుల్లో సైతం ఎంతటి అవరోధాలు, ఆటంకాలు, అడ్డంకులు వచ్చినా ప్రజాపక్షాన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ఎస్ నాయుడు, ఎపూరి వెంకటేశ్వరరావు, శివాజీ, సాయిలి గంగాధర్, త్రిమూర్తులు, మహేష్, బాలరాజు, శోభన్, కళ్యాణ్, కుమారి, వెంకటమ్మ, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలకు రగ్గులు పంపిణీ

చర్ల ప్రభాతవార్త:



చర్ల, దుమ్ముగూడెం మండలాలలోని ఆదివాసీలకు హైదరాబాద్‌కు చెందిన రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రగ్గులు, చలి కోట్లను అందజేశారు. మంగళవారం మండలంలోని మారుమూల అటవీ ప్రాంత గ్రామాలైన చెన్నాపురం, ఎర్రంపాడు, రాళ్లాపురం, వకంచిపాడు గ్రామాలకు చెందిన 350 కుటుంబాలకు రగ్గులను అందజేశారు. వనవాసీ కళ్యాణ పరిషత్ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో రాబిన్ హుడ్ ఆర్మీ ప్రతినిధులు రగ్గులను గిరిజనులకు అందజేశారు. అనంతరం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు చెందిన 26 మంది విద్యార్థులకు చలి కోట్లను అందజేశారు. హైదరాబాద్‌లో పలువురు దాతల నుండి సేకరించిన విరాళాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. గతంలో జిల్లాలోని పినపాక కరకగూడెం మండలాలలో సైతం తమ సంస్థ ద్వారా గిరిజనులకు సోలార్ దీపాలు, దుస్తులను అందజేసినట్లు రాబిన్ హుడ్ ప్రతినిధులు తెలిపారు. ఇక్కడి గిరిజనులు తమపట్ల చూపిన ప్రమాభిమానాలు ఎన్నటికి మరిచిపోలేనిదని వారు ఇచ్చిన ఉత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# కూర'గాయాలు' -చుక్కల్లో కూరగాయాల ధరలు

### సామాన్యులు బెంబేలు-
### కొనలేము.. తినలేమంటూ గగ్గోలు

*బోనకల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



కూర గాయాలు కొనాలంటే సామాన్యులకు కన్నీళ్లు వస్తున్నాయి. కూరగాయాల ధరలు చుక్కల్లో ఉన్నాయి. కొనలేము, తినలేము అంటూ సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు. ఒకపుడు రూ. 200 తీసుకు వెళ్తే సంచి నిండా కూరగాయాలు వచ్చేవి. కాని ఇపుడు రెండు రకాల కూరగాయలు కూడా రావడం లేదు. గత వారం వరకు కార్తీక వారాలు కాబట్టి ధరలు భారీగా పడిపోయాయి. అలాగే చికెన్ రేట్లు కూడా తగ్గాయి. పంట దిగుబడి కూడా తక్కువగా ఉండడం, పంట సరిగ్గా చేతికి అందకపోవడంతో ధరలు అమాంతం భారీగా పెరిగాయి. ఒక్కో కూరగాయాల ధరలు చూసూనత బీన్స్ రూ.50, చిక్కుడు రూ.65, దొండకాయలు రూ.50, బెండకాయ రూ.60 ఉంది. అలాగే మార్కెట్‌లో అతి తక్కువగా పలికే టమాటా ధర కిలో రూ.25గా ఉంది. ఇక ఉల్లి, వెల్లుల్లితో పాటు అల్లం, ఆకు కూరలు ధరలు కూడా సామాన్యులకు గబులు పెట్టిస్తున్నాయి. హోల్‌సేల్‌లో కిలో వెల్లుల్లిపై ధర రూ.300గా ఉంది, పావుకిలో అల్లం రూ.40గా ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంట లేకపోవడతో, వచ్చిన వాటిలో నాణ్యత లేకపోవడం, కొత్త పంట రాకపోవడంతో ధరలు అధికంగా పెరిగినట్టు వ్యాపారులు చెబుతున్నారు. దీంతో సామాన్యులు ఏ కూరగాయ తినాలన్నా, కొనాలన్నా బెంబేలు చెందుతున్నారు.




## ఘనంగా సీపీఐ ఆవిర్బావ దినోత్సవం



*చింతకాని,డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్బావ దినోత్సవం చింతకాని మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ సభలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.... భారత దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్బవించి 98వ సంవత్సరం పూర్తి చేసుకొని 99వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని ఈ సుదీర్ఘ పోరాటంలో అనేక విజయాలు కొన్ని అనుభవాలు నేర్చుకొని పేదల కోసం నిలబడి పోరాడేది ఒక్క ఎర్ర జెండానే అనే విషయాన్ని నేటితరం గుర్తుంచుకోవాలన్నారు. నాగిలిగొండ గ్రామంలో జరిగిన జెండా ఆవిష్కరణలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు మాట్లాడుతూ.... తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కోసం కార్మికుల కోసం ఆవిర్బవించిన సీపీఐ పార్టీ నాటి నుండి నేటి వరకు పేదల పక్షంగా నిలుస్తూ ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ పేదల కోసమే పని చేసిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని నైజాం నవాబులు ఎదిరించి వేలమంది ప్రాణత్యాగం చేసి వేల ఎకరాల పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదని అన్నారు. కూడు గూగు లేని నిరుపేదలకు అండగా ఎర్రజెండా ఎప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్‌రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్‌రావు, మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల కార్యవర్గ సభ్యులు మార్గం శ్రీను, తాళ్ళూరి యాదగిరి, బొడ్డు కొండలరావు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ఎఫెక్ట్‌తో బస్సులు కిటకిట..

### పెరిగిన మహిళా ప్రయాణీకులు
### 40 శాతం పెరిగిన ప్రయాణీకులు
### 90 శాతం మహిళలే

*బోనకల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మహాలక్ష్మి పథకం ఆర్టీసీ బస్సులపై పెద్ద ప్రభావం చూపుతోంది. నిత్యం 13 లక్షల మేర ప్రయాణీకుల సంఖ్య పెరిగింది. అదనంగా ప్రయాణిస్తున్న వారిలో 90 శాతం మహిళలే ఉన్నారు. ఈ రూపంలో ఆర్టీసీకి

రోజువారీ ఆదాయం దాదాపు రూ. 4.50 కోట్లు పెరిగినట్టు లెక్కలు చెబుతున్నాయి. మహిళా ప్రయాణీకలు ఆర్టీసీ బస్సుల్లో (ఆర్డీనరీ, ఎక్స్‌ప్రెస్) ఉచితంగా ప్రయాణిస్తున్నందున టిక్కెట్ రూపంలో నేరుగా ఆర్టీసికి ఆదాయం తగ్గుతుంది తప్ప పెరగదు. కాని ఈ పథకంతో ఆర్టీసి కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వం రీయంబరున రూపంలో ఆదాయం సమకూరుతుంది. గతంలో సాధారణ రోజుల్లో ఆర్టీసికి నిత్యం రూ. 13 నుంచి 14 కోట్ల వరకు ఆదాయం వస్తుండగా ఇప్పుడది రూ.18.25 కోట్లకు చేరుతోంది. గతంలో సాధారణ రోజుల్లో (సోమవారం కాకుండా) నిత్యం బస్సులో 25 నుంచి 30 లక్షల మధ్య ప్రయాణించే వారు ఇప్పుడది 43 లక్షల చాటుతోంది. వెరసి ఈ పథకం ప్రారంభమయ్యాక 40 శాతం ప్రయాణికులు పెరిగినట్టు ఆర్టీసి అధికారులు గుర్తించారు. ఖమ్మం జిల్లాలో కూడా మహిళలు పెద్ద సంఖ్యలో ఆర్టీసి బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టకముందు కనీసం 30 నుంచి 40 శాతం మహిలలు కూడా బస్సుల్లో ఎక్కేవారు కాదు. కాని ప్రస్తుతం 80 శాతం మంది మహిళలు ఆర్టీసి బస్సులోనే వెళ్లుతున్నారు. బోనకల్ నుంచి ఖమ్మం వెళ్లే రూట్‌లో పల్లె వెలుగు బస్సులే ఎక్కువగా ఉన్నాయి. ఈ రూట్‌లోనే ఆర్టీసీకి అత్యధిక ఆదాయం వస్తుంది. మహాలక్ష్మి పథకం ప్రవేశ పెట్టడంతో ఆదాయం మూడు రెట్ల వరకు పెరిగినట్టు ఆర్టీసి అధికారులు చెబుతున్నారు. ఖమ్మం నుంచి విజయవాడ వెళ్లే ఎక్స్‌ప్రెస్ సర్వీసులు కొన్ని మాత్రమే ఉన్నాయి.

***జీరో టిక్కెట్ జారీతో తేలిన లెక్క...***

సాధారణంగా ఆర్టీసి బస్సుల్లో సోమవారం రద్దీ అధికంగా ఉంటుంది. సాధారణ రోజుల్లో సగటున 28 లక్షల మంది ప్రయాణిస్తే సోమవారాల్లో ఆ సంఖ్య 34 లక్షల వరకు ఉంటుంది. మహిళలకు ఉచిత ప్రయాణి వసతి ప్రారంభయ్యాక, గత సోమవారం 51 లక్షల మంది ప్రయాణించినట్టు ఆర్టీసి అధికారులు లెక్కలేశారు అయితే ఆ రోజు వరకు మహిళలకు టిక్కెట్ల జారీ ప్రక్రియ ప్రారంభం కాలేదు. టిక్కెట్లు జారీ చేస్తే ఎంతమంది మహిళలు బస్సులు ఎక్కారనేది ఖచ్చితంగా తెలుస్తుంది. జీరో టిక్కెట్ జారీ ప్రక్రియ మొదలు అయ్యాక మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించారో ఆ టిక్కెట్ల జారీతో తెలుస్తుంది. దానికి ఎంత ఛార్జి చెల్లించాల్సి ఉంటుందో కూడా అందులో స్పష్టం అవుతుంది. ఆర్టీసి ఆ లెక్కలను ప్రతినెలా ప్రభుత్వానికి అందిస్తుంది. దాని ఆధారంగానే ఆ మొత్తాన్ని ప్రభుత్వం రీయంబర్సు చేస్తుంది. ఇపుడు జీరో టిక్కెట్ల ప్రకారం 16న రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి బస్సుల్లో 43,12,033 మంది ప్రయాణించినట్టు తేలింది. వీరి ద్వారా రూ.1.826.49 కోట్ల ఆదాయం సమకూరింది. (ప్రభుత్వం రీయంబర్సు చేసే మొత్తంతో కలిపి)

***నాలుగు వేల బస్సులు పాతవే..***

మహిళల సంఖ్య భారీగా పెరిగినందున బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. చాలా బస్సుల్లో మూడొంతుల స్థలంలో మహిళలే ఉంటున్నారు. దాంతో పురుషులు కొందరు స్థలం లేక ప్రత్యామ్నా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితి అదుపు తప్పకుండా ఉండాలంటే కనీసం 2500 కొత్త బస్సులు సమకూర్చుకోవాల్సి ఉంటుందని అధికారుల లెక్కలేశారు. ప్రస్తుతం 40 శాతం రద్దీ పెరిగినా ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఉన్న బస్సులతోనే నెట్టుకొస్తున్నారు. అయితే ఆర్టీసిలో దాదాపు 4వేల బస్సులు బాగా పాతబడి ఉన్నాయి. ఈ బస్సులో రద్దీ పెరిగితే అదుపు తప్పే ప్రమాదం ఉంటుంది. ప్రమాదాలు చోటు చేసుకునే వరకు ఎదురు చూడకుండా కొత్త బస్సులు సమకూర్చుకోవాలని ఆర్టీసి భావిస్తోంది. గతంలో ఆర్డర్ ఇచ్చిన బస్సులు కొన్నిత్వరలో సమకూరే అవకాశం ఉంది. కాని అవి సరిపోవని, ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని కొత్త బస్సులు కొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించింది.

## శాంతమ్మ భౌతికాయానికి నివాళులర్పించిన నందిని



*చింతకాని, డిసెంబర్ 26, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రాఘవాపురం గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు కొలనఇల గోవిందరావు తల్లి కొల్లి శాంతమ్మ మంగళవారం మరణించంతో ఆమె భౌతిక దేహాన్ని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌లు నివాళులర్పించారు. ఈ సందర్బంగా మంచికి మారుపేరుగా కొల్లి శాంతమ్మ నిలిచారని ఆమె జ్ఞాపకాలు స్మరించుకున్నాడు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఎంపీపీ కోపూరి పూర్ణయ్యా, ఖమ్మం ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మడపల్లి భాస్కర్‌గౌడ్, నాయకలు కన్నెబోయిన గోపి, కూరపాటి కిషోర్, కొప్పుల గోవిందరావు, నాగేశ్వరరావు, కిలారు మనోహర్, పెంట్యాల అప్పారావు, తూము కోటేశ్వరరావు, ఎస్‌కె పాషా తదితరులు నివాళులర్పించి ప్రగాడ సానుభూతి తెలిపారు.

# ఘనంగా మాజీ మంత్రి శీలం సిద్దారెడ్డి 12వ వర్ధంతి

*ఎర్రుపాలెం,డిసెంబర్ 26, ప్రభాతవార్త :*



ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా తొలి మాజీ మంత్రి శీలం సిద్దారెడ్డి 12వ వర్ధంతిని బనిగండ్లపాడు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెద్దగోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ వేమిరెడ్డి వెంకటరెడ్డి, శీలం సిద్దారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోనా సత్యనారాయణ గుప్తా, లక్ష్మణ్, వేమిరెడ్డి రామిరెడ్డి, స్వాతంత్ర సమరయోధురాలు శెట్టిపల్లి సరోజిని, శీలం ఉమామహేశ్వరి, పెద్దమళ్ళ రాంబాబు, దండముడి రవికుమార్, మిద్దె వెంకటేశ్వర్లు, వేణు, భాష, మిద్దె శ్రీను, ప్రసాదు, రామిరెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, శీలం సత్యనారాయణరెడ్డి, సాంబ తదితరులు పాల్గొన్నారు.




# 'గుర్తింపు' ఎన్నికల్లో మాదే గెలుపు

- కార్మికుల మద్దతు మావైపే ఉంది
- కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుకనవుతా.....
- బీఎంఎస్ నేత మాధవ్‌నాయక్

*కొత్తగూడెం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*

ప్రతీ కార్మికుడికి అండగా ఉంటూ... ఎవరికి కష్టం వచ్చినా వెంటనే స్పందించి వారి పక్షాన ప్రశ్నించే గొంతుకగా మారి అసలు ఆ అధికారి ఏ క్యాడర్‌లో ఉన్నా కానీ కార్మికుల పక్షాన ఉండి వారిని నిలదీసి బాధిత కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తున్నారు ఏబీకేఎంఎస్ నేత మాధవ్‌నాయక్... కార్మికులను డబ్బు ఆశ ఎరగా చూపించి తమ వైపు తిప్పుకొని ఈ గుర్తింపు ఎన్నికల్లో విజయం సాధించాలని కుయుక్తులు, కుట్రలు పన్నుతున్నా కానీ తమకు ఎవరి ద్వారా న్యాయం జరుగుతుందో వారికే పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారు... కార్మికులు గతంలో ఆరుసార్లు గెలిచిన కార్మిక సంఘాల పాలన చూశారు... వారు ఎలా కార్మికులకు మోసగించారో కూడా తెలుసు... ఈసారి కూడా అదే పొరపాటు చేసేందుకు కార్మికులు సిద్దంగా లేరు... ఆలోచించి తమ ఓటును ఎవరి ద్వారా తమకు న్యాయం జరుగుతుందో, తమ హక్కుల సాధన, సమస్యలకు పరిష్కారం లభిస్తుందో వారినే ఎన్నుకోనున్నారు... ఈ నేపద్యంలో కార్మికుల పక్షాన ఉండి పోరాటాలు చేస్తున్న నాయకుడు



మాధవ్ నాయక్... ఆయన వెన్నంటే తామంతా ఉన్నామంటూ కార్మికులు చెప్తున్నారు. మాధవ్‌నాయక్ గెలిస్తే తమకు ప్రశ్నించే గొంతుక ఉంటేనే న్యాయం జరుగుతుందని నమ్ముతున్నారు. ఈసారి కాగడ గుర్తుకు పట్టం కట్టనున్నట్లు తేటతెల్లమవుతోంది.

సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో మేం ఖచ్చితంగా విజయం సాధిస్తాం... మా యూనియన్ గెలుపును ఎవరూ ఆపలేరు.. కార్మికుల మద్దతు కూడా మాకే ఉందని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ పి.మాధవ్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ... ఈ నెల 27వ తేదీ బుధవారం జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కార్మికులు, ఉద్యోగులు తమ అమూల్యమైన ఓటును కాగడ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో గతంలో కార్మికులు పక్షాన ప్రాతినిధ్యం వహించిన టీబీజీకేఎస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ వంటి కార్మిక సంఘాలు, కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వ్యవహరించాయన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యాలకే కొమ్ముకాసి కార్మికులను నిలువునా మోసగించాయని, కార్మికుల తరపున ప్రాతినిధ్యం వహించిన ఆ మూడు సంఘాల నేతలు మాటలు ప్రస్తుతం కార్మికులు, ఉద్యోగులు నమ్మే పరిస్థితి లేదన్నారు. గతంలో మూడుసార్లు గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటీయూసీ హయాంలో బొగ్గు గనులు ప్రైవేట్ పరం అయ్యాయన్నారు. రెండుసార్లు గుర్తింపు సంఘంగా పనిచేసిన టీబీజీకేఎస్ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరించిందని అన్నారు. బీఎంఎస్‌ను గెలిపిస్తే కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తామని అన్నారు. గుర్తింపు సంఘంగా బీఎంఎస్‌ను గెలిపిస్తే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారం అవుతాయని బీఎంఎస్ నేత మాధవ్‌నాయక్ అన్నారు. కార్మికులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు సింగరేణి సంస్థకు చెందిన మూడు రీజియన్లలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతీ ఏటా కార్మికులకు సూపర్‌స్పెషాలిటీ వైద్యం కోసం సింగరేణి యాజమాన్యం రూ.80 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అదే సొమ్ముతో ఏడాదికిఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తే కార్మికులు, ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చూస్తామన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో ఛండీహోమం

*పాల్వంచ, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని పెద్దమ్మతల్లి ఆలయంలో వైభవంగా ఛండీహోమం నిర్వహించారు. దేవస్థానం ఆవరణలో యాగశాలలో ఈ హోమం జరిగింది. మేళతాళాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు దేవాలయం నుంచి తీసుకొచ్చి మండపారాధన, గణపతి పూజలు జరిపించారు. 18 మంది దంపతులు పాల్గొని పూజలు జరిపించారు. అదే విధంగా దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. షాపు నంబర్ 3, 5, 7,10,11లకు ఈ వేలం జరిగింది.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*సారపాక, ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండలంలోని సారపాక మేజర్ పంచాయతీలోని కపర్తి భవన్‌పై భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 98 సంవత్సరాలు పూర్తి చేసుకుని 99 సంవత్సరాలలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా సిపిఐ పార్టీ అరుణపతాకాన్ని జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు ఎగరవేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ముష్వ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. 1925 డిసెంబరన 26 పుట్టిన సీపీఐ ఎన్నో సమరాలు మరెన్నో త్యాగాలు చేసింది. నాటి నుండి నేటి వరకు అమరవీరులు అరుణ రక్తపు ధార సాక్షిగా ఎరుపెక్కిన ఎర్రజెండా 98 సంవత్సరాలు రెపరెపలాడుతూనే ఉంది. ప్రజా సమస్యలపై కేంద్ర రాష్ట్ర పాలకులపై పోరాటాలను నిర్వహించి అగ్రభాగాన నిలిచింది సిపిఐ పార్టీనే అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి నైజాం రాజరిక వ్యవస్థను నిర్మూలించడంతోపాటు 10 లక్షల హెక్టారులను భూమిలేని నిరుపేదలకు పంచిన ఘనత సిపిఐదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీపిఎస్‌పిడి యూనియన్ ఏఐటీయుసీ అధ్యక్షులు ఎండి సాజిద్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జహుర్, సిపిఐ నాయకులు వంకాయలపాటి నాగేశ్వరరావు, కోటమర్తి శ్రీనివాస్, చీకటి రాము, మహిళా నాయకురాలు షేక్ ముంతాజ్, మౌనిక, హలీమునిస, షమీం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న లోక్ అదాలత్

*రఘునాథపల్లి, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని కోర్టులో ఈనెల 30న నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఈసందర్భంగా వారు మండలకేంద్రంలో మంగళవారం మాట్లాడుతూ వ్యక్తులపై ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ చేసుకుని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులు పూర్తిగా కొట్టివేస్తారని తెలిపారు. యాక్సిడెంట్, కొట్టుకున్న కేసులు, చీటింగ్‌కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, రాజీపడదదు కేసులు నేషనల్ లోక్ అదాలత్‌లో ఇరువురి సమ్మతితో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. కోర్టుకు హాజరయ్యేవారు ఆధార్‌కాడ్డు తీసుకుని కోర్టులో హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

# విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవు

*బచ్చన్నపేట, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారి ప్రశాంత్ అన్నారు. మంగళ వారం బచ్చన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచిం చారు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న సబ్‌సెంటర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రస్తుతం వాతా వరణం చల్లబడి ఉందని అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఏఎన్ఎంలు ఆశావ ర్కర్లు క్షేత్రస్థాయిలో జ్వరం, జలుబు ఇతర సమ స్యలు వచ్చిన వారిని గుర్తించి ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చేలా చూడా లన్నారు. మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, డాక్టర్ సుదర్శన్‌రెడ్డి, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల రక్తంలోనుంచి పుట్టిందే ఎర్రజెండా

- మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

*జనగామ టౌన్, డిసెంబరు 26 ప్రభాతవార్త :*

కమ్యునిస్టు సిద్ధాంత ఆయుధంతో ఎనిమిది గంటల పనికోసం కార్మికులు జరిపిన పోరాటంలో కార్మికులు చిందించిన రక్తంలో తడిచిన గుడ్డయే ఎగరేసిన ఎర్రజెండా అని సీపీఐ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు, జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి అన్నారు. భారత కమ్యునిస్టు పార్టీ 99వ అవతరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం జనగామ జిల్లా సీపీఐ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన అనంతరం రాజారెడ్డి మాట్లాడుతూ శ్రమ జీవుల హక్కుల రక్షణకై విశ్వవ్యాప్తంగా విస్తరించిన కమ్యునిస్టు పార్టీ సిద్ధాంతం మనదేశంలో 1925, డిసెంబరు 26వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ప్రతిష్ఠించడం జరిగిందన్నారు. కమ్యునిస్టు సిద్ధాంతాన్ని సహించలేని పెట్టుబడి దోపిడిదారులు, నాటి సామ్రాజ్యవాద బ్రిటన్ ప్రభుత్వం, ఇండియాలో కమ్యునిస్టు పార్టీని



ఏర్పడకుండా సర్వశక్తుల ప్రయత్నించినప్పటికీ అనేక నిర్బంధాలు, రహస్య జీవితాల ద్వార కష్టాల కడలిలో కమ్యునిస్టు పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందాన్నరు. నాటి నుంచి నేటి వరకు లక్షలాదిమంది శ్రమవీరులు తన రక్త తర్పణచేస్తూ అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటు తమ జీవితాలను త్యాగంచేసిన మహాయోధుల ఆదర్శ బాటలో నడుచుకుంటు భారతదేశంలోని 29రాష్ట్రాలకు విస్తరించిందన్నారు. నేడు విశ్వవ్యాప్తంగా ఉన్న ఏకైక శ్రామికవర్గ రాజకీయ పార్టీ కమ్యునిస్టు పార్టీ మాత్రమేనన్నారు. నేడు రైతు కూలి రాజ్యస్థాపనకోసం భారతదేశంలో ప్రజాస్వామ్యానికి విప్లసాధనకోసం జరుగుతున్న పోరాటంలో కార్మిక కర్షక శ్రమజీవులు అందరూ పెద్దఎత్తున సమీకృతమై తమ రాజ్యంకోసం పోరాటం చేయాలని రాజారెడ్డి పిలుపునిచ్చారు. నేడు దేశంలో మతతత్వ శక్తుల బీజేపీ పాలన నుంచి శతకోటీశ్వరులైన పెట్టుబడిదారుల కార్పోరేట్ శక్తుల ఆధిపత్యం నుంచి దేశాన్ని విముక్తి చేయుటకొరకు భారత రాజ్యాంగం పరిరక్షణ, లౌకికవాద ప్రజాస్వామ్య స్థాపన కొరకు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని రాజారెడ్డి తెలిపారు. అందుకొరకు ప్రతీ కమ్యునిస్టు కార్యకర్త ధృఢ సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ సహాయ కార్యదర్శులు కామ్రేడ్ ఆకుల శ్రీనివాస్, ఆదిసాయన్న, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మంగళంపల్లి జనార్దన్, పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, చామకూర యాకూబ్, గుర్రం మధు, మోటె శ్రీశైలం, నీల యాదగిరి, సుదర్శన్, దయా నగేష్, గొలనుకొండ నాగరాజులతోపాటు పార్టీ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాలను అధనంగా ఏర్పాటు చేయాలి

- బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి

యెర్రా కామేష్




కొత్తగూడెం, డిసెంబర్ 26 - (ప్రభాతవార్త): నియోజకవర్గంలో ఆధార్ కేంద్రాలను అధనంగా ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధార్ కార్డులో కొత్త కొత్త సమస్యలు వస్తున్నాయని, వాటిని పరిష్కరించుకోవాలంటే ఆధార్ సెంటర్లు తక్కువగా ఉన్నాయని అన్నారు. ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్ లింక్ చేయాలన్నా సరే ఆధార్ కార్డులో పుట్టిన తేదీ సంవత్సరం తదితర వివరాలు పొందుపర్చాలన్న చాలా సమయం పడుతుందని మీ సేవా కేంద్రాల్లో రోజుకు 40 మందికి, మిగతఈ కేంద్రాల్లో కేవలం ముప్పై మందికి మాత్రమే టోకెన్లు జారీ చేయడంతో జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు చలిలో వచ్చి ఆధార్ కేంద్రాల వద్ద అర్ధరాత్రి నుంచే క్యూలైన్‌లో పడిగాపులు పడాల్సి వస్తోందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కావడంతో చాలా సమస్యలపై ప్రజలు ఇక్కడికి వస్తున్నారని, ఆధార్ సంబంధిత సమస్యలపై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామవరం, రుద్రంపూర్, సుజాతనగర్, చుంచుపల్లి, నవభారత్, పాల్వంచ, పెద్దమ్మతల్లి దేవాలయం తదితర ప్రాంతాల్లో కొత్తగా ఆధార్ కేంద్రాలను మంజూరు చేయాలని, అదే విధంగా ఉన్న ఆధార్ కేంద్రాల్లో కౌంటర్లు పెంచి ఎక్కువ మందికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డులో మార్పులు, చేర్పుల కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నా నియోజకవర్గంలో పట్టించుకునే నాధుడే కరువయ్యాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, శనిగరపు నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్, అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ మహాసభల బ్యానర్ ఆవిష్కరణ

కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 26 - (ప్రభాతవార్త):



ఈ నెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు హౌరాలో జరిగే ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ 14వ మహాసభల ప్రచారం బ్యానర్‌ను కొత్తగూడెం కోర్టులో ఆవిష్కరించారు. మతోన్మాదాన్ని ఓడించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే నినాదంతో జరుగుతున్న ఈ మహాసభల ప్రచార కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ మక్కడ్, కిలారు పురుషోత్తంరావు, రావిలాల రామారావు, జీకే అన్నపూర్ణ, అరికెల రవి కుమార్, ఉప్పు అరుణ్, కొత్తగూడెంకోర్టు కమిటీ సభ్యులు పిట్టల రామారావు, తుమ్మలపల్లి సత్యనారాయణ, అంకుష్ పాషా, నంబూరు రామకృష్ణ, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## ములకలపల్లి ఎస్సైగా రాజమౌళి

ములకలపల్లి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త):



ములకలపల్లి మండల నూతన ఎస్సైగా ఎం.రాజమౌళి మంగళవారం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై సాయికిషోర్‌రెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో లక్ష్మీదేవిపల్లికి చెందిన ఎస్సై రాజమౌళి ఇక్కడకు ఎస్సైగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కర్తవ్యం చూపుతానని, మండలంలో ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఘణంగా సీపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజలకు అండగా ఎర్రజెండా పార్టీ

ఆళ్ళపల్లి డిసెంబర్26 (ప్రభాతవార్త):



మండలకేంద్రంలో సీపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగ్లవారం బస్టాండ్ సెంటర్లో సీపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు రేసుపల్లయ్య జెండాను ఎగరవేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపిఐ పార్టీ 1925 డిసెంబర్26న కాన్పూర్లో మొదటి ఆవిర్భావం జరిగిందని ఆనాటినుండి ఈనాటి వరకు పేదరిక నిర్మూలన జరగదని అంటరానితనాన్ని రూపుమార్చాలని ఉన్నవాడు లేనివాడు తారతమ్యం లేకుండా పోవాలని దున్నేవాడిదే భూమి నినాదంతో భూవ్యవస్థకు వెతిరేకంగా అనేక పోరటాలు ఉద్యమాలు నిర్వహించి పేదలకు వేలాది ఎకరాలు పంచి పెట్టిన ఘణత కమ్యూనిస్టు పార్టీనేనని కార్మికుల హక్కుల కోసం కమ్యునిస్టు పార్టీ నాయకత్వంలో వేలాదిమంది ప్రాణాలు సైతం లెక్కజేయకుండా పోరాటాలు కొనసాగించారని వారి పోరాట ఫలితంగానే పేదప్రజల హక్కులు సాదించడం జరిగిందని వారు అన్నారు.ప్రత్యేక తెలంగాణ కోసం సీపిఐ పార్టీ అలుపెరగని పోరాటం చేసిందని తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు కావస్తున్న నేటికి ఆ ఫలాలు పేద ప్రజలకు అందలేదని వారన్నారు. అన్ని పార్టీలు నీటి బుడగలాంటివని అవి వచ్చి పోతుంటాయని కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షనే నిరంతరం ఉంటుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సహయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు, రేసు సురేందర్,కంటే రాంబాబు,శ్రీను,సిద్దు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్‌శాఖా మంత్రిని కలిసిన సర్పంచ్

చుంచుపల్లి, డిసెంబర్ 26 - (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి దనసరి సీతక్కను గౌతంపూర్ పంచాయతీ సర్పంచ్ పొడియం సుజాత మర్యాద పూర్వకంగా కలిశారు. పంచాయతీలో ఉన్న సమస్యలను విన్నవించారు. పేదలకు ఇంటి స్థలాలను ఇప్పించాలని, సింగరేణిలో కొత్తగా చేపట్టబోయే వీకే 7 ఓపెన్‌కాస్టులో మొదటి ప్రాధాన్యత గౌతంపూర్ గ్రామస్తులకు కల్పించాలని కోరారు. సీఎస్ఆర్ నిధులు, ఆర్వో వాటర్ ప్లాంట్‌ను చుట్టుపక్కల పంచాయతీలకు ఇచ్చారని, గౌతంపూర్ పంచాయతీ సింగరేణి ఇవ్వలేదని, తమ పంచాయతీకి న్యాయం చేయాలని కోరారు.

## సమస్యల కోసం పోరాడుతూ సమానత్వాన్ని చూపేది ఎర్రజెండానే

జూలూరుపాడు, డిసెంబర్ 26 - (ప్రభాతవార్త):



సమస్యల కోసం పోరాడుతూ సమానత్వాన్ని చూపేది ఎర్రజెండానే సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ అన్నారు. మండలంలో ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. ఆయన పాల్గొని అరుణ పతాకాన్ని ఎగురవేశారు. 1925 డిసెంబర్ 26వ తేదీన సీపీఐ పార్టీ దేశంలో ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటి వరకు పేద బడుగు, బలహీన కార్మికుల, కర్షకుల రైతుల పక్షాన నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఎంతో మంది జెండఆ అండతో పేదల పక్షాన పోరాడుతూ జైలు జీవితాలు గడిపారని, అనేకమంది ప్రాణత్యాగాలు కూడా చేశారని, వారి ఆశయం కోసం మనందరం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా,చింతా స్వరాజ్‌రావు, ఎల్లంకి మధు, యాసా రోశయ్య, గార్లపాటి వీరభద్రం, ఎస్‌కే చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## నాగేష్ కుటుంబానికి అండగా ఉంటాం: ఎస్‌కే సాబీర్‌పాషా

చుంచుపల్లి, డిసెంబర్ 26 - (ప్రభాతవార్త):

సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు బాబుక్యాంప్ శాఖ సెక్రటరీ లక్క నగేష్ (నల్ల నాగేష్) అనారోగ్య కారణాలతో మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అతని మృతదేహానికి సందర్శించి పార్టీ జెండా ధరింపజేశారు. గత 40 సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. నాగేష్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామని అన్ని వేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీపీఐ నాయకులు దుర్గారాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, దుర్గారాశి శ్రీనివాస్, జొన్నలగడ్డ ప్రసాద్, నగేష్, పోలమూరి శ్రీనివాస్, అమ్ములు, కోటి, బాజ్జీ, పృధ్వీ, ఎండీ ఫరీద్, కిట్టు, మోకానిక్ గోపి, జిశాన్ తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ ఆవిర్భావ వేడుకలు

సీపీఐ జెండా పేదప్రజలకు అండ

ములకలపల్లి, డిసెంబర్ 26 (ప్రభాతవార్త :

మండల కేంద్రమైన ములకలపల్లిలో సీపీఐ 99వ ఆవిర్భావ వేడుకలను సుందరయ్యనగర్ రాజుపేట కాలనీలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మహ్మద్ యూసఫ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో సీపీఐ ఆవిర్భవించిందని, ఆనాటి నుంచి నేటివరకు ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు. పేదప్రజలకు అండ సీపీఐ జెండా అని, ప్రజాసమస్యలే లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ సీపీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్, వీరునాయక్, బొప్పిడి ఇమ్మానుయేల్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి ఎన్నికల్లో మూడంచెల భద్రత





## -మణుగూరు ఏరియా ఎన్నికల విధుల్లో 30 మంది పోలీసులు, టీఎస్పి 4 సెక్షన్లు

## -మణుగూరు డీఎస్పి ఎస్వీ రాఘవేంద్రరావు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :**

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల కోసం పటిష్ట మూడంచెల భద్రత విధానం అమలు చేస్తున్నామని మణుగూరు డీఎస్పి ఎస్వీ రాఘవేంద్రరావు అన్నారు. ఆయన మంగళవారం సింగరేణి ఎన్నికల నేపథ్యంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో 7 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్ని కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీలో కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఏరియాలో ముగ్గురు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, 20 మంది హెచ్‌సీలు, పీసీలతోపాటు టీఎస్పి నాలుగు సెక్షన్లు బందోబస్తుకు వినియోగించడం జరుగుతుందన్నారు. పోలింగ్, కౌంటింగ్ సందర్భం గా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మూడంచెల భద్రత విధానం అమలు చేస్తున్నట్లు, ఏరియాలో 144 సెక్షన్ అమలు ఉంటుందన్నారు. అదనంగా పెట్రోలింగ్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. సింగరేణి కార్మికులు, యూనియన్ల నాయకులు ఎలక్షన్ నియమ నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు, కౌంటింగ్ జరిగేలా సహకరించాల న్నారు. కౌంటింగ్‌కు వచ్చే యూనియన్ల నాయకులు 200 మీటర్ల అవతల ఏర్పాటు చేసిన బ్యారికేడింగ్ వెలువల మాత్రమే ఉండాలన్నారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రంతో పాటు కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందని ఆయన తెలిపారు.

### ప్రజాపాలన గ్రామ సభలకు ప్రత్యేక బందోబస్తు...

ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు పని దినాల్లో ప్రజాపాలన వార్డులు, గ్రామ సభల వద్ద ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయను న్నట్లు మణుగూరు డీఎస్పి ఎస్వీ రాఘవే ంద్రరావు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మండల, మున్సిపా లిటీ స్థాయిలో సీఐలు, గ్రామ స్థాయిలో ఎస్సైలు బందోబస్తు విధుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. ప్రజలు ధరఖాస్తులు ఇచ్చే సమయంలో కౌంటర్ల వద్ద రద్దీ నియంత్రణ దృష్ట్యా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజాపాలన గ్రామ సభలకు వచ్చే ప్రజలు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని ఆయన తెలిపారు.




# మణుగూరు ఏరియాలో నేడు పోలింగ్

## సింగరేణి ఎన్నికలకు సర్వం సిద్ధం

## -మణుగూరు ఏరియాలో 2,450 మంది కార్మికులు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బుధవారం జరిగే సింగరేణి ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 7 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించనున్నారు. ఇందుకోసం 7 పోలింగ్ కేంద్రాలు, ఒక్క కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేసి 33 మంది సిబ్బందిని నియమించారు. మంగళవారం స్థానిక జీఎం కార్యాలయం నుండి ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో ఎలక్షన్ సమాగ్రి పోలింగ్ కేంద్రాలకు కట్టుదిట్టమైన భద్రత నడుమ తరలించారు. ఏరియాలో మొత్తం 2,450 మంది కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడించనున్నారు. కాగా 13 కార్మిక సంఘాలు ఎన్నికల బరిలో నిలిచినట్లు ఏరియా ఎన్నికల అధికారులు తెలిపారు. ఆయా కార్మిక సంఘాలు సింగరేణి గుర్తింపు ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎవరు గెలుస్తారని ఆసక్తి నెలకొంది!

# నెహ్రూ కప్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం





## -పోటీలను లాంఛనంగా ప్రారంభించిన డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ

**భద్రాచలం, ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మంగళవారం 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి అధ్యక్షతన క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ వేడుకలో డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ(యుఎస్ఏ) ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ప్రధానమని తెలిపారు. దాదాపు 28 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతంలో నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నెహ్రూ నిర్వాహకుల సేవలను ప్రశంసించారు. మున్ముందు కూడా ఈ టోర్నమెంట్‌కు తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి సాయిరాం మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో క్రీడలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయని తెలిపారు. శరీరధారుఢ్యానికి, మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయి అన్నారు. ఐటీసీ పిఎస్‌పిడి హెచ్ఆర్ డిపార్ట్మెంట్ హెడ్ చెంగల్ రావు మాట్లాడుతూ.. ఇటువంటి క్రికెట్ పోటీలు నిర్వహణ ద్వారా ఎంతో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. నెహ్రూ కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి మాట్లాడుతూ.. నెహ్రూ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీ, పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ, టీడీపీ నాయకులు ఎస్‌కే.అజీమ్, కుంచాల రాజారాం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నెహ్రూ కప్ గౌరవ సలహాదారులు ఉడత రమేష్, సీనియర్ క్రికెటర్ వివిఎస్ సత్యనారాయణ,



ఐటీసీ బీపీఎల్ కాంట్రాక్టర్ సత్యనారాయణ, డిగ్రీ కళాశాల లెక్చరర్ వి.కామేశ్వరరావు, సిపిఎం నాయకులు బి.రంగారెడ్డి, వెంకట్ రెడ్డి, నెహ్రూ కప్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్‌కే.సలీం, కోశాధికారి కుంచాల సదానందం(సిద్ధు), సహాయ కార్యదర్శులు గుమ్ములూరు శ్రీనివాసరావు, బాల మురళి కృష్ణ, తోటమల్ల సురేష్ బాబు, న్యాయవాది పి.తిరుమలరావు, ఆనంద్ పాల్, చందు, గోపి, బిట్టు, ప్రసాద్, సీతారామరాజు, సుంకర శేషుబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా తొలి రోజు జరిగిన స్నేహపూర్వక మ్యాచుల్లో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం జట్టు ప్రెస్ జెట్టుపై గెలుపొందింది.

# పొగమంచు వాతావరణంలో ప్రయాణాలు చేసేటప్పుడు వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచన

**కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 26 - ప్రభాతవార్త:**



పొగమంచు వాతావరణంలో ప్రయాణాలు చేసేటప్పుడు వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు. పొగమంచు కారణంగా కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. హెడ్‌లైట్‌లను తక్కువ బీంపై సెట్ చేయండి, దృశ్యమానత చాలా తక్కువగా ఉన్నప్పుడు పొగమంచులో డ్రైవింగ్ చేయడం చాలా కష్టం, తక్కువ బీమ్‌లో హెడ్‌లైట్‌లను అమర్చడం దీనికి సహాయపడుతుంది. హై బీమ్‌పై హెడ్‌లైట్‌లను ఉపయోగించడం మంచిది కాదు. ఎందుకంటే పొగమంచు వాస్తవానికి ఈ కాంతిని తిరిగి ప్రతిబింబిస్తుంది. ఇది డ్రైవర్ దృష్టికి ఆటంకం కలిగిస్తుంది. విజిబిలిటీ వంద మీటర్ల కంటే తక్కువగా ఉంటే కారు ఫాగ్ ల్యాంప్‌లను ఆన్ చేయడం మంచిది. మీ వేగాన్ని తగ్గించుకోండి.. విజిబిలిటీ చాలా తక్కువగా ఉన్నప్పుడు మీ పరిసరాలను అంచనా వేయడం కష్టంగా ఉంటుంది. వేగంగా ప్రయాణిస్తే రహదారి పరిస్థితులు వెంటనే అర్థం కాకపోవచ్చు. సహేతకమైన వేగంగాఓ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు, ట్రాఫిక్‌కు ప్రతిస్పందించడానికి అవసరమైతే సమయానికి వాహనాన్ని ఆపివేయడానికి మిమ్మల్ని మెరుగ్గా సన్నద్ధం చేస్తుంది. ఏది ఏమైనప్పటికీ దశ్య్ర మానత పరిమితిని మించి నడిపితే ఎదురుగా ఎవరైనా ఉన్నారో లేదో నిర్ధారించడం అసాధ్యం, దీనిని పరిగణించకపోవడం ఘర్షణలకు దారితీయవచ్చు. రహదారిపై మీదృష్టిని కేంద్రీకరించాలి. పొగమంచులో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు అత్యంత ముఖ్యమైన విషయం ఏంటంటే అప్రమత్తంగా ఉండటం, మీ కళ్లను రహదారిపై ఉంచడం, ఏదైనా తప్పు జరగడానికి ఒక స్ప్లిట్ సెకన్ పడుతుంది. ట్రాఫిక్, వాతావరణ పరిస్థితులపై దృష్టి పెట్టడం ప్రతీ ఒక్క డ్రైవర్ బాధ్యత.





# ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

**-పీడీఎస్‌యూ**

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు కోసం దశాబ్ద కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి మొదలుకొని స్వరాష్ట్రం వరకు ఖమ్మం కేంద్రంగా జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నా డిమాండ్‌ను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ.. జిల్లాకు యూనివర్సిటీ కేటాయించాలని వివిధ రూపాలలో విద్యార్థి, ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఉంటే అన్ని కళాశాలపై పర్యవేక్షణ, కార్య నిర్వహణ, అవకతవకలకు



అడ్డుకట్ట వేసేందుకు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ఉపయోగకరం అని, ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో సాగేందుకు ఉపయోగపడుతుందని, జిల్లా విద్యారంగ అభివృద్ధి కోసం ఖమ్మం జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేయాలని వారిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ ఖమ్మం డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు కరుణ్, శ్రీకాంత్, పృధ్వి, ప్రసాద్, సందీప్, శ్రీను, భరత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మలను ధనుర్మాస ఉత్సవాలకు ఆహ్వానం

**-ఆహ్వానం పలికిన రంగనాయకుల గుట్ట ఆలయ అర్చకులు**

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తన క్యాంపు కార్యాలయంలో రంగనాయకుల గుట్ట ఆలయ అర్చకులు బూరుగడ్డ వెంకటకృష్ణమా చార్యులు, ఆచార్య సందీప్‌లు మర్యాదపూర్వకంగా కలిసి రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న కరిగిరి శ్రీ లక్ష్మీ రంగనాథస్వామి వారి దేవస్థానం ధనుర్మాస ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికతో ఆహ్వానించారు. అనంతరం శ్రీ రంగనాథ స్వామి వారి శేష వస్త్రం, పూలమాలతో సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## డిసిసిబి డైరెక్టర్ వేముల శ్రీనివాస్ అంత్యక్రియలకు హాజరైన మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామం నందు వేముల శ్రీనివాస్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. శ్రీనివాస్ ఎల్లప్పుడూ పార్టీ కోసం పనిచేసేవాడని, అతని మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, డైరెక్టర్లు రామబ్రహ్మం, వేణు, ఖమ్మం బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్



పగడాల నాగరాజు, కార్పొరేటర్ వల రాజు, ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ దుర్గ ప్రసాద్, పార్టీ మండల ప్రెసిడెంట్ పోట్ల ప్రసాద్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరప్రధాత షిరిడిసాయి మందిర్‌లో దత్త జయంతి వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: ఖమ్మం గాంధీ చౌక్ త్రీ టౌన్ ప్రాంతంలో గల వరప్రదాత షిరిడిసాయి మందిర్‌లో మార్గశిర పూర్ణిమ దత్త జయంతి సందర్భంగా 108 కళశాలతో దత్తాత్రేయ స్వామివారికి



ప్రత్యేక అభిషేకాలు, పూజలు, భజనలు, నక్షత్ర పూర్వక దశావతార సహిత శ్రీ దత్తాత్రేయ హోమం, మహా పూర్ణాహుతి, కుంభప్రోక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది దాకా భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. దత్తాత్రేయుని పూజిస్తే గురుబలం కలుగుతుందని, ఏ పనిని మొదలపెట్టిన అది విజయవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, సెక్రెటరీ అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కరివెళ్ల వెంకట జగన్ మోహన్ రావు, భక్త మండి బృందం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాలుగవ రోజు శాస్త్రోక్తంగా సాగిన రాపత్తు ఉత్సవం



భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామివారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ఈ నెల 23వ తేదీ శనివారం రాత్రి 8 గంటల నుండి శ్రీనమ్మాళ్వారుల వరమవోత్సవాలు(రాపత్తు ఉత్సవాలు) ఘనంగా ప్రారంభ మయ్యాయి. కాగా మంగళవారం శ్రీగోవి ంద



మండపం (తాతగుడి)లో ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారు రాపతోత్సవాలలో భాగంగా భక్తుల కోలాటాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణలు, భక్తుల జయ జయ ధ్వానాల నడుమ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో ఆశీనులై శ్రీగోవింద మండపం (తాతగుడి) వద్దకు స్వయంగా పయనమై ప్రత్యేక సేవలు పొందారు. శ్రీస్వామి వారు శ్రీరంగనాధస్వామి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. శ్రీగోవింద మండపం సిబ్బంది శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం రాపత్తు ఉత్సవాన్ని వీక్షించడానికి వచ్చిన భక్తులందరికీ ప్రసాద నివేదన చేశారు. ఈ కార్యక్రమంలో బోనాల గోపాలం,కుసుమ దంపతులు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీస్వామి వారి రాపత్తు ఉత్సవం నేడు శ్రీదమ్మక్క మండపం (పురుషోత్తపట్నం)లో జరగనుంది.




# పేద ప్రజలకు అండగా ఎర్రజెండా పోరాటాలు

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య చారి**

**-మణుగూరులో ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్స వేడుకలు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :*

మణుగూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన మంగళవారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు మండలం, పట్టణంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి పలు చోట సీపీఐ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు, కార్మిక వర్గానికి అండగా ఎర్రజెండా పోరాటాలు చేస్తుందన్నారు. అధికారం ఉన్నా, లేకున్న పేదప్రజల కోసం సీపీఐ అండగా




ఉంటుందన్నారు. ప్రజలకు అనేక హక్కులను సాధించి పెట్టడం జరిగిందన్నారు. వేలాది ఎకరాల భూమి పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, ఆ పార్టీలో పని చేయడం అదృష్టం అన్నారు. సీపీఐ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ, జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, కుటుంబరావు, వీరయ్య, రమేష్, నాయుడు, సతీష్, రామారావు, కామరాజు, లక్ష్మయ్య, రాజబాబు, బీమరాజు కృష్ణ, రఘువరన్, భిక్షం, కోటయ్య, రాములు, రామచందర్, నర్సింహారావు, ప్రసాద్, ఉపేందర్, లింగస్వామి, కోటి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ మహజన సంఘం అధ్యక్షులుగా చెన్నకేశవరావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :*



మణుగూరు మండల కమ్మ మహజన సంఘం నూతన అధ్యక్షులుగా వీరపనేని చెన్నకేశవరావును ఎన్నుకున్నారు. మంగళవారం మణుగూరులో సంఘం సమావేశం ఏర్పాటు చేసి 21 మంది సభ్యులతో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షులుగా వీరపనేని చెన్నకేశవరావు, ప్రధాన కార్యదర్శిగా తోటకూరి సతీష్‌కుమార్, కోశాధికారిగా మేదరమెట్ల యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా దండా రాధకృష్ణ, గౌరవ సలహాదారులుగా యార్లగడ్డ లక్ష్మయ్యచౌదరి, నామా వెంకటేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, పెమ్మసాని సుబ్బారావు, ఉపాధ్యక్షులు ఎలమాటి పూర్ణచందర్‌రావు, సహాయకార్యదర్శులు దారపనేని హరికృష్ణ, ఉడతానేని శ్రీను, యూవీ రాంబాబు, పీఆర్వోగా దొడ్డపనేని రాంగోపాల్, లీగల్ అడ్వజైర్‌గా పోశం భాస్కర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## ప్రజాపాలన గ్రామసభలకు ప్రజలు సహకరించాలి

**మణుగూరు సీఐ రమాకాంత్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 26 :*



ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు గ్రామ సభలకు సహకరించాలని మణుగూరు సీఐ ఎ.రమాకాంత్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వం 6 గ్యారంటీల పథకాలపై ధరఖాస్తులు స్వీకరించనున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామ సభలు రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన అభ్యర్థులను గుర్తించేందుకు మండల యంత్రాంగం ప్రతి రోజు ఆయా గ్రామాల్లో 6 గ్యారంటీలపై సదస్సు నిర్వహించి ప్రజలందరి నుండి ధరఖాస్తులు తీసుకుంటారని అన్నారు. ప్రజలు, అధికారులు అందరూ గ్రామసభలకు సహకరించాలని, మండల అధికారులు, ప్రజలు అందరూ సమన్వయంతో ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

## రాయితీ చలానాలు సద్వినియోగం చేసుకోవాలి

**సిఐ శివప్రసాద్**

*పినపాక, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాహనదారులకు బంపర్‌ఆఫర్ ప్రకటించిందని ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కింద విధించిన చలానాల చెల్లింపునకు భారీ రాయితీ ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుందని ఇ.బయ్యారం సిఐ శివ ప్రసాద్ తెలిపారు. అన్ని రకాల వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్‌లు చెల్లింపునకు డిసెంబర్ 26 నుంచి జనవరి 10 వరకు 2024 వరకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు. పెండింగ్ చలానాలు ఉన్న వాహన యాజమానులు సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. చెల్లింపులు ఆన్‌లైన్‌లో కానీ, మీ సేవ కేంద్రాల్లో చేసుకోవచ్చని తెలియజేశారు.

## 28 నుంచి గ్రామ సభలు

**తహసీల్దార్ వీరభద్రప్రసాద్**

*పినపాక, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28 నుంచి జనవరి 6, 2024 వరకు గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించిన నేపథనయంలో మండల వ్యాప్తంగా అధికారులు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించబడతాయని తహసీల్దార్ వీరభద్రప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు అందజేసే ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి గ్రామ, వార్డు సభలలో అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. మండలంలో తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓ, వ్యవసాయాధికారి కేటాయించిన పంచాయతీలలో గ్రామసభలకు బాధ్యత వహిస్తారన్నారు. వీరికి సహకరించడానికి కిందిస్థాయిలోని సిబ్బందిని నియమిస్తున్నట్టుగా ఆయన తెలిపారు.

## పిల్లలు, వృద్ధులు తస్మాత్

**చలికాలంలో జాగ్రత్తలు పాటించాలి**

**ఆరోగ్య కేంద్రం వైద్యులు మధు**

*పినపాక, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



కొద్ది రోజుల నుంచి విపరీతంగా కురుస్తున్న పొగమంచు కారణంగా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక వైద్యశాల వైద్యులు మధు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం వైద్యశాలలో ప్రజలకు తగు సూచనలు చేశారు. జ్వరం, దగ్గు, జలుబు లాంటి సమస్యలు ఉన్నట్లయితే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను వెంటనే సంప్రదించాలన్నారు. తాగేనీటిని కాచి చల్లార్చి వడపోసుకుని తాగాలని, శరీరం పూర్తిగా కప్పి వెచ్చని దుస్తులు ధరించాలని సూచించారు. చల్లటి శీతల పానీయాలు, ఐస్‌క్రీమ్, తీపి వస్తువులను ఆహారంగా తీసుకోవద్దని, ఫ్రిజ్‌లో ఎక్కువసేపు నిల్వ ఉంచిన పదార్థాలు తీసుకోవద్దని సూచించారు. ఎప్పటికప్పుడు వేడివేడి ఆహారమే తీసుకోవాలన్నారు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు, స్వెటర్లు ధరించాలన్నారు. ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్న తగిన వైద్య సహాయం తీసుకుని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మధుమేహం, గుండెజబ్బులు ఉన్న వారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఎర్రజెండాతోనే ప్రజా సమస్యల పరిష్కారం

**ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం**

**వాడ వాడలా పెరిగిన ఎర్రజెండా**

**గడ్డం మనోహర చారి, పత్తిపాటి నాగేశ్వరరావు**

*పినపాక, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



1925లో ఆవిర్భవించిన సిపిఐ పార్టీ నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తోందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గడ్డం మనోహర చారి, పత్తిపాటి నాగేశ్వరరావు అన్నారు. సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్‌లో గల పార్టీ కార్యాలయంలో మండల సీనియర్ నాయకులు తంగేళ్లపల్లి వెంకన్న పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సాటి మనిషిని దోపిడి చేయని సమసమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ వారి హక్కులను సాధించే దిశగా వెన్నుంటి పోరాడే పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు ఎన్నో ప్రజా పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మిక వర్గానికి న్యాయమైన హక్కులు సాధించి పెట్టడం జరిగిందన్నారు. హక్కుల సాధన నేపథ్యంలో ఎందరో అమర వీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజల కోసం తమ జీవితాలు త్యాగం చేశారని, అమర వీరుల ఆశయ సాధన కోసం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ప్రతిఒక్క కార్యకర్త సైనికుడిగా నిరంతరం పని చేయాలన్నారు. జానంపేట, వెంకటరావుపేట, జగ్గారం, మల్లారం, గ్రామాల్లో సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మండల కౌన్సిల్ సభ్యులు ఐలయ్య, నరేష్, మంగయ్య, ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాయంని కలిసిన బూర్గంపహాడ్ కాంగ్రెస్ నాయకులు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

పినపాక శాసనసభ్యులుగా ఎన్నికైన పాయం వెంకటేశ్వర్లుని మంగళవారం మణుగూరు క్యాంప్ కార్యాలయం నందు బూర్గంపహాడ్ ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన సతీష్ కుమార్, కాంగ్రెస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి, శబరిమాల, భద్రాద్రి రాములు వారి ప్రసాదాలను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

# సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా అలుపెరగని పోరాటం

*గార్ల, డిసెంబర్26 (ప్రభాతవార్త):* బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాల ప్రజల అభ్యున్నతియే కాక, సమసమాజ నిర్మాణం కోసం సిపిఐ పార్టీ అలుపెరగని పోరాటాలు సాగిస్తుందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలో పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జంపాల వెంకన్న, నెహ్రూసెంటర్‌లో పోతుల నరసింహారావు పార్టీ జెండాలను ఎగురవేశారు. మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడుతు స్వాతంత్ర్య ఉద్యమంలో పలువురు విప్లవకారులు, దేశభక్తులు కమ్యూనిజం స్థాపనయే లక్ష్యంగా కాన్పూర్‌లో సమావేశమై భారతకమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావసభను నిర్వహించారు అదే సిపిఐపార్టీ ఆవిర్భావ



దినమన్నారు. ఆవిర్భావంతో అనేక ప్రజా ఉద్యమాలు, తెలంగాణ సాయుధ పోరాటం సాగించి నైజాం రాజరిక వ్యవస్థను కూకటివేళ్ళతో పెకిలించడంతో పాటు వేలాది ఎకరాలను పేదలకు పంచి, లక్షలాది మందికి ఇళ్లస్థలాలను ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీదేనన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలపై పోరాటాలు చేసి అగ్రభాగానిలిచిందన్నారు. పార్టీ ఆధ్వర్యంలో అనేక అనుబంధ కార్మిక, ప్రజాసంఘాలను నిర్మించి, ఒడిదుడుకులను అనేకం ఎదర్కోంటు లక్షలాది నాయకులు, కార్యకర్తలను తయారు చేసి నిరంతరం ప్రజల మధ్యనే తిరుగుతు ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటాలు సాగిస్తుందన్నారు. భవిష్యత్‌లో సోషలిస్టు సమాజ నిర్మాణమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. అమరవీరుల స్పూర్తితో ప్రజాఉద్యమాలు బలోపేతం చేస్తు పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరం కంకణబద్దులై ముందుకు సాగాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నర్సి0హరావు, నాయకులు రాగంరమేష్, దూపాటి జనార్దన్, సోమనబోయిన కృష్ణమూర్తి, సింగురమేష్, దార్ల నగేష్, మాగం లోకేష్, కట్టెబోయిన పిచ్చయ్య, రాములు, తదితరులున్నారు.

# ఘనంగా భక్తిశ్రద్దలతో దత్తాత్రేయ జయంతి వేడుకలు

*గార్ల, డిసెంబర్26 (ప్రభాతవార్త):* మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో శ్రీదత్తాత్రేయుడి జయంతి వేడుకలు భక్తులు ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. దత్తాత్రేయ జయంతి సందర్భంగా మంగళవారం సాయిబాబా ఆలయంలో అర్చకులు బాబాకు వేదమంత్రోచ్ఛ రణాలతో అభిషేకాలు నిర్వహించి, పట్టువస్త్రాలు సమర్పించి పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా భోనగిరి సుదర్శన్‌రావు దంపతులు పూజల్లో కూర్చోని



పూజలు నిర్వహించారు. భక్తజనమండలి పాండురంగారావు, సభ్యులు, భక్తులు భక్తిశ్రద్దల తో హన్‌మాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించగా భక్తులు తీర్థప్రసాదం, అన్నదానం స్వీకరించారు. ఈకార్య క్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు దంపతులు, పుల్లఖండం శ్రీనివాసగుప్తా దంపతులు, పుల్లఖండం రాంబాబు దంపతులు, భోనగిరి శ్రీనివాసరావు దంపతులు, పబ్బిశెట్టి రంగారావు తరంగిణి దంపతులు, వొబిలిశెట్టి లక్ష్మీనరసింహారావు తదితరులున్నారు.

## ప్రజల కోసమే సిపిఐ ప్రస్థానం

*మహబూబాబాద్‌నెహ్రూసెంటం ,ప్రభాతవార్త*

గత 99ఏళ్లుగా ప్రజల కోసమే సిపిఐ ప్రస్థానం కొనసాగిందని మహబూబాబాద్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి అన్నారు. సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసి కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయసారధి మాట్లాడుతూ 99ఏళ్లుగా సిపిఐ ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో,



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ చారిత్రాత్మక పోరాటాన్ని నిర్వహించిందన్నారు. దేశంలో భూపోరాటాలు నిర్వహించి లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంచిందన్నారు. పాలకులు సిపిఐ పార్టీపై ఎన్ని నిర్బంధాలు పెట్టినా అదరకుండా, బెదరకుండా మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిందన్నారు. ప్రధానమంత్రి, ఉప ప్రధాని పదవిలను సైతం త్యాగం చేసిన గొప్ప పార్టీ సిపిఐ అని కొనియాడారు. మహబూబాబాద్ జిల్లాగా అవతరించడంలో సిపిఐ పాత్ర మరువలేనిదన్నారు. కార్మికులు, కర్షకుల ప్రయోజనాలకై నిరంతరం సిపిఐ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారధి, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, కట్లోజు పాండురంగాచారి, తండ సందీప్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, నల్లా శ్రావణ్, మేక వీరన్న, అశోక్, బీమ్, చిరంజీవి, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో జాతీయస్థాయి గోల్డ్‌మెడల్ సాధించిన భరత్‌నాయక్



*కురవి,డిసెంబర్26,(ప్రభాతవార్త)* వరంగల్ డ్రాగన్ స్కూల్ ఆఫ్ జపాన్ కరాటే షోటోకయ్ ఆధ్వర్యంలో థర్డ్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్-2023 జాతీయస్థాయి పోటీలో మండలంలోని రాజోలు శివారు హరిదాస్‌తండా గ్రామపంచాయతీలోని బాలుతండాకు చెందిన భూక్యా భరత్‌నాయక్ (స్పారింగ్)జాతీయస్థాయిలో బంగారుపతకం, కరాటేలో కరాటేలో కాంస్య పథకాలు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ భరత్‌ను అభినందించి ఆశీర్వదించారు. ఇంకను మరిన్ని గొప్ప అవార్డులు, రివార్డులు పొందాలని అన్నారు. అదేవిధంగా అతని తల్లితండ్రులు ప్రపంచ శాంతి అవార్డు గ్రహీత, టిపిసిసి జిల్లా అధికార ప్రతినిధి భూక్యా బాలునాయక్, స్వర్ణలత, కరాటే కోచ్ అమీర్‌పాషాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డెస్టినీ ఫౌండేషన్ అధ్యక్షుడు మాలోతు కిషన్ లాల్ రాజ్‌పుత్, రాష్ట్ర నాయకులు బిల్లర్ బాధావత్ రమేష్, వేణుగోపాల్, సిలివేరు అనిల్, బానోతు విష్ణు, సురేష్‌నాయక్, రాంబాబు, మాలోతు వీరన్న, సురేష్, బానోత్ అర్జున్, వీరభద్రం, రామారావు, సామ, మంగిలాల్, శ్రీను, జాన్ వెస్లి రాజ్‌పుత్, సంతోష్‌నాయక్, అజయ్, సౌమ్య, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే సిపిఐ లక్ష్యం

*కురవి,డిసెంబర్26,(ప్రభాతవార్త)* అసమానతలు, వివక్షత లేని భారత నిర్మాణమే లక్ష్యంగా సిపిఐ సుదీర్ఘ కాలంగా ఉద్యమాలు కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ మీదుగా గుడిసెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ 1925లో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో సిపిఐ పార్టీ ఆవిర్భవించిందన్నారు. నాటి నుండి దేశ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని సంపూర్ణ స్వాతంత్ర్యం అనే నినాదాన్ని మొట్టమొదటిగా దేవంలో ఎలుగెత్తి చాటింది సిపిఐ అని, స్వాతంత్ర్యం అనంతరం పలు సంస్థానాల్లో జరిగే నిరంకుశ పరిపాలనపై తిరుగుబాటు చేసి వేలాదిమంది ప్రజలను విముక్తులను చేసిన చరిత్ర సిపిఐ పార్టీదే అన్నారు. సుదీర్ఘకాలంగా కార్మిక, విద్యార్థి,



మహిళా, అణగారిన వర్గాల హక్కుల కోసం నిస్వార్థంగా అనేక త్యాగాలు చేసి పేద గొంతుకగా ఉద్యమాలు సాగిస్తున్న సిపిఐ పార్టీని, కమ్యూనిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. దేశంలో అసమానతలు, వివక్షత లేని భారత నిర్మాణం కోసం సిపిఐ మరిన్ని ఉద్యమాలు కొనసాగిస్తుందని అన్నారు.




## సీఎస్ఐ చర్చిలో పేదలకు అన్నదానం...



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్26, (ప్రభాతవార్త):* బాక్సింగ్ డే సందర్భంగ సీఎస్ఐ చర్చి నందు ఆ చర్చి నిర్వాహక కమిటీ అధ్వర్యంలో మంగళవారం పేదలకు అన్నదానం,వస్త్రదానంకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ కార్యాక్రమాన్నిప్రారంభించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ,సేవా,ప్రేమ,శాంతికి ఏసుక్రీస్తు ప్రపంచానికి ఆదర్శవంతుడన్నారు.ప్రపంచం మొత్తం క్రిస్తు జన్మదినాన్ని పర్వదినంగ జరుపుకోవటం గొప్ప విషయమన్నారు.చర్చి ఫాస్టర్ ఫ్రాంక్లిన్ దేవా,సుధాకర్,కార్యదర్శి యేసురత్నం,జయరాజ్,స్త్రీ మైత్రి అధ్యక్షురాలు సామ్రాజ్యం,కార్యదర్శి నిర్మల జ్యోతి,కోశాధికారి మేరీజాన్,కార్యదర్శి సుకన్య తదిరతులు పాల్గొన్నారు.

## శ్రీనివాస మెటర్నిటి వైద్యశాల క్యాలెండర్ ఆవిష్కరణ



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్26, (ప్రభాతవార్త):* పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి ఎదురుగా ఉన్న శ్రీనివాస మెటర్నిటీ వైద్యశాలకు సంబంధించిన 2024 నూతన సంవత్సర క్యాలెండరు ఎమ్మెల్యేకోరం కనకయ్య మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు,డాక్టర్ బక్కయ్య,నిర్వాహకులు సుభాష్,షాబీర్,కాంగ్రెస్ నాయకులు కురగాయల జానీ,అక్కిరాజు గణేష్,మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం,చల్ల శ్రీనివాస్,వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కెఎల్ కిషన్ వర్ధంతి వేడుకలు



*ఇల్లందు,అర్బన్,డిసెంబర్26, (ప్రభాతవార్త):* ముదిరాజ్ సంఘానికి చెందిన కెఎల్ కిషన్ 63వ వర్ధంతి వేడుకలను 24 ఏరియా చెరువుకట్ట పెద్దమ్మ ఆలయం వద్ద మంగళవారం ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగ ఆయన చిత్రపటాని పూలమాల వేసి నివాళిలర్పించారు.ఈ సందర్భంగ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ,ముదిరాజ్ చైతన్యవేదికడేపీసీ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పొన్నం సిద్దయ్య,గుళ్ళ మొగిలి,సింగారపు ఉపేందర్, వెంకన్న, నాగార్జున, అన్వేష్, సంతోష్, శివ,రాకేష్, చరణ్, శ్రీనివాస్,లోకేష్, హరీష్,బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

## పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తుపల్లి, డిసెంబర్ 26,(ప్రభాతవార్త): నేటి బాలలే రేపటి పౌరులని విద్య ద్వారా ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ విద్యార్థినీ, విద్యార్థులకు సూచించారు. సత్తుపల్లి పట్టణంలోని గాంధీ నగర్ రోడ్డు నెంబర్ 11 లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ సరస్వతి అమ్మవారి విగ్రహాన్ని మంగళవారం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సంఘ నాయకులు మానవతా హృదయంతో ముందుకు వచ్చి చదువులతల్లి శ్రీ సరస్వతిదేవి అమ్మవారి విగ్రహాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే రాఘమయి ఆ సంఘనాయకులకు అభినందనలు తెలిపారు. పాఠశాలలో చదువుకునే చిన్నారి విద్యార్థినీ,విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు వచ్చే ముందు అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకొని నమస్కరించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయిని మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీధర్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, పొలిశెట్టి శివకుమార్ స్వామి, మొరిశెట్టి సాంబశివరావు, మల్లూరు సూర్యనారాయణ, దోసపాటి పురుషోత్తం, ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి తనయుడు, డా. మట్టా

సత్తుపల్లి, డిసెంబర్ 26,(ప్రభాతవార్త): సత్తుపల్లి మండలంలో పలు ప్రాంతాలలో మంగళవారం జరిగిన కార్యక్రమాలలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్, రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ గిడ్డంగులశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ నాయకుడు డా.తుమ్మల యుగేంధర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు డా. మట్టా దయానంద్‌లు ఈ వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. సత్తుపల్లి పట్టణంలోని ఎంఆర్‌గార్డెన్‌లో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి సోదరుడు డా. నల్లమల కిరణ్ కుమార్ ఆయన సతీమణి డా. స్రవంతిల కుమారుడు లూకాష్ ప్రసాస్త పంచల వేడుక కార్యక్రమానికి డా. తుమ్మల యుగేంధర్, డా. దయానంద్‌లు పాల్గొని చిన్నారులను ఆకాంక్షించారు. అనంతరం మండల పరిధిలోని గంగారం వాసు గార్డెన్‌లో బేతుపల్లి సర్పంచ్ పాకలపాటి శ్రీనివాస్ మేనకోడలు జాన్విక పుట్టిన రోజు వేడుకలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ నాయకుడు డా.తుమ్మల యుగేంధర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.





## ఘనంగా షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

### ప్రత్యేక పూజలు చేసిన డా. తుమ్మల యుగంధర్

సత్తుపల్లి, డిసెంబర్ 26,(ప్రభాతవార్త): నియోజకవర్గ పరిధిలోని మర్లపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ షిర్డీసాయి ఆలయ 27వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా వైభవంగా జరిగాయి. తొలుత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేకువజామునే ప్రత్యేక అభిషేకాలతో పాటు అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ గిడ్డంగులశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ నాయకుడు డా.తుమ్మల యుగేంధర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు డా. మట్టా దయానంద్‌లు మంగళవారం బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయ కమిటీ స్వాగతం పలికి సన్మానించారు. . మధ్యాహ్నం 12. గం॥ హారతి అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని బాబా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## సెలవు దినాల్లో పాఠశాలలు నిర్వహించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: మంగళవారం ప్రభుత్వ హాలిడే ప్రకటించిన భద్రాచలం పట్టణంలో ఉన్న శ్రీ విద్య, శ్రీ చైతన్య స్కూల్స్ మంగళవారం ప్రభుత్వ సెలవు దినం, ఆదివారాలు, పండగలు ఉన్నప్పటికీ చట్టాలను తుంగలో తొక్కుతూ స్కూల్స్ నడిపిస్తున్నారని, ప్రిన్సిపాల్‌తో మాట్లాడగా మా పై యాజమాన్యాలతో మాట్లాడాలని, వాళ్లు చెప్పేనే సెలవు ఇస్తామని వివరణ ఇచ్చారని ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం శ్రీ విద్య యాజమాన్యానికి వామపక్ష విద్యార్థి సంఘాలు ఫోన్ చేసి మాట్లాడిన సందర్భంలో మంగళవారం పబ్లిక్ హాలిడే ఉందని పిల్లలు, టీచింగ్ స్టాఫ్‌ని పంపించాలని కోరగా యాజమాన్యం వారు విద్యార్థి సంఘాలను లెక్కచేయకుండా మీరు ఎవరు మాకు చెప్తారని, మీరు చెప్పినంత మాత్రాన మేము స్కూలు మనుకోవాలా? మాకు చాలా పనులు ఉంటాయి, పంపించాను చాలా దురుసుగా అహంకార భావంతో ప్రవర్తించడం జరిగిందన్నారు. విద్యార్థి సంఘాలకు స్కూల్ యాజమాన్యానికి మాటల ఘర్షణ జరిగిందని, స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అలాగే విచ్చలవిడిగా తల్లిదండ్రులను పీడిస్తూ ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ విద్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డీఈఓతో చరవాణి ద్వారా కంప్లైంట్ చేయడం జరిగిందని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి శ్రీ విద్యా స్కూల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.




## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త): అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అమ్మసేవా సదనం అనాథాశ్రమంలో గల వృద్ధులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ గెల్లా దశరథి సహకారంతో ఏర్పాటు చేసిన దుప్పట్లును ఆశ్రమంలో గల అనాథ వృద్ధులకు పంపిణీ చేశారు. ప్రస్తుత చలి కాలంలో దుప్పట్లు ఎంతో ఉపయోగ పడతాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దూపకుంట్ల దుర్గారావు, జూపల్లి బ్రహ్మారావు, చల్లా రామారావు, పుట్టా వెంకన్న, అమ్మసేవా సదనం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలి



దమ్మపేట, డిసెంబర్ 26 (ప్రభాతవార్త): నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానాలన్నింటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీనియర్ నాయకులు యంత్రాతి అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన లబ్దిదారులకు, పేదలకు సంక్షేమ పథకాలు అందరికి న్యాయంగా అందించాలన్నారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆయా ప్రజలను పోగేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న రైతులందరికి హక్కు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో తప్పకుండా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, నానారావు, కేశవరావు, కొలికపోగు శ్రీనివాసరావు, గోపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలకు లోబడి లబ్ధిదారుల ఎంపిక జరగాలి



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 26 (ప్రభాతవార్త): ప్రభుత్వ పథకాల లబ్దిదారుల ఎంపిక విషయంలో ప్రభుత్వం ఏజెన్సీ చట్టాలకు లోబడి జరిగేలా ప్రభుత్వం చూడాలని ఆదివాసి సేన రాష్ట్ర సహాయ కార్యదర్శి ఊకే రవి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వాగొడ్డుగూడెం గ్రామంలో జరిగిన ఏజెన్సీ ప్రాంత చట్టాల హక్కుల అమలుపై శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీలో ఏజెన్సీ చట్టాలకు లోబడి పీసా గ్రామ సభలలో మాత్రమే లబ్దిదారుల ఎంపిక చట్ట ప్రకారం జరగాలని అన్నారు. ఆదివాసీ హక్కులకు తూట్లు పొడిచే విధంగా నిర్వహించవద్దని కోరారు. అలాగే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కూడా ఆదివాసీల స్వయం పాలన, ఏజెన్సీ ప్రాంత చట్టాలు హక్కులు, పరిపాలనకు సంబంధించిన విషయాలను పరిగణలోకి తీసుకొని యదాతథంగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన నాయకులు కర్నం బాబూరావు, కణితి వెంకటేష్, పగ్గెల రామకృష్ణ, వెంకటేష్, సహదేవుడు, సుమన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి: డాక్టర్ కాపా మురళీకృష్ణ




**వైరా,డిసెంబర్26,ప్రభాతవార్త:** చలికాలంలో బోధించే అతి చలి నుండి గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, పిల్లలు పెద్దలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంచి ప్రోటీన్ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచించారు. వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు అధ్యక్షతజన జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ దశరథ్ జల్లా వారి సహకారంతో 30 మంది వృద్ధులకు



రగ్గులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ చలికాలంలో వేధించే శ్వాసకోశ సమస్యల నుంచి వృద్ధులు శరీరం రక్షించుకోవాలంటే వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడం కోసం విటమిన్ సి ఎక్కువగా ఉండే పండ్లను తినాలని, చలికాలంలో పండ్లని ఎక్కువ తీసుకోవాలని, బత్తాయి, కమల, నారింజ, దానిమ్మ పండ్లను తరచూ తీసుకోవాలని సూచించారు.



అదేవిధంగా వృద్ధులు ఈ కాలంలో ప్రోటీన్ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, రోగ నిరోధక శకినత పెంచుకోవాలని సూచించారు. పెద్దలు, గర్భిణీ స్త్రీలలో రోగనిరోధక శకినత తక్కువ ఉంటుందని, కాబట్టి మరల కోవిడ్ పొంచి ఉననన కాలంలో తగిన జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. వృద్ధులు గర్భిణీ స్త్రీలు కోవిడ్ కాలం ఎంత జాగ్రత్తగా ఉన్నారో అలాగే పోషకాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిఎస్టీ జిల్లా కోఆర్డినేటర్ దశరథ్ జల్లా మాట్లాడుతూ వైరా లయన్స్‌క్లబ్, వైరా గ్రేట్ విజన్ క్లబ్ జిల్లాలో సేవా కార్యక్రమాల్లో మంచి సేవలు అందిస్తున్నారని, వీరి సేవలు ఇంటర్నేషనల్‌లో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఈ రోజు వైరాలో వృద్ధులకు, పెద్దలకు చలిని తట్టుకునేందుకు రగ్గులు పంపిణీ చేశామని తెలిపారు. అలాగే జిల్లాలో రూరల్ క్లబ్‌లైన కల్లూరు, విఎం బంజర, అశ్వారావుపేట క్లబ్‌లలో కూడా వృద్ధులకు రగ్గులు అందిస్తామని ఆయన తెలిపారు. రీజియన్ మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులకు రగ్గులు అందించడం మంచి సేవా కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ శ్రీ చైరనమన్ లగడపాటి ప్రభాకర్‌రావు, రీజియన్ సెవెన్ చైర్మన్ పుట్టా వెంకన్న, సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, కట్ల సురేష్, చెరుకూరు శ్రీనివాసరావు, ఉడత శ్రీనివాసరావు, చింతోజు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మల్లును పరామర్శించిన నందిని

వైరా,డిసెంబర్26,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డులో నివసిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్న మల్లు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆయనను ఖమ్మం పార్లమెంటు నాయకురాలు, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క పరామర్శించారు. ఆమె వెంట వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడినడ, వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు కొణిజర్ల మండల కాంగ్రేస్ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైరనమన్ వేమిరెడినడ శ్రీనివాసరెడినడ, పాలేటి నర్సింహారావు, యడ్లపల్లి వీరయ్యచౌదరి, బోళ్ళ గంగారావు, స్నానాల లక్ష్మీపురం ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, పల్లపు కొండలు, మున్నయాదవ్, నిప్పు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గవాగుపై బ్రిడ్జి కొరకు మంత్రికి వినతి



**కారేపల్లి,డిసెంబర్ 26, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఖమ్మంలోని ప్రజాపంథా కార్యాలయానికి రాగా కారేపల్లి మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మంత్రిని కలసి కారేపల్లి మండలంలోని పోలంపల్లి పంచాయితీ పరిధిలో కోటిలింగాల, బుగ్గవాగు బ్రిడ్జి, రోడ్డు నిర్మించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించారని గుమ్మడి నర్సయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం డివిజన్ నాయకుడు గుగులోత్ తేజనాయక్, సింగరేణి పార్టీ ఎన్‌వి రాకేష్, మండల నాయకులు తాటి పాపారావు, రావుల నాగేశ్వరరావు, పులకాలి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య తీర్ధ క్షేత్ర ట్రస్ట్ అక్షింతల శోభాయాత్ర శ్రీరామ మందిరం అక్షింతలు పంపిణీ



**కారేపల్లి,డిసెంబర్ 26, ప్రభాతవార్త :** అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని ప్రతి గ్రామానికి, ప్రతి హిందూ కుటుంబానికి అయోధ్య నుండి అక్షింతలు పంపబడే క్రమంలో హిందువులందరూ వాటిని సాదరంగా ఆహ్వానించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల పరిధిలోని 41గ్రామ పంచాయితీలకు చెరవలసిన అయోధ్య తీర్ధ క్షేత్ర ట్రస్ట్



శ్రీ రామ మందిరం అక్షింతలు మండల కేంద్రానికి చేరుకున్నాయని అన్నారు. నేడు మండల కేంద్రంలోని ప్రతి వీధిలో ఈ అక్షింతలని ఊరేగింపుగా బయలుదేరి, అనంతరం ప్రతి గ్రామానికి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ విభాగ్ ఆధ్వర్యంలో జరగుతుందని, ఈ శోభాయాత్ర ఉదయం 9గంటలకు కారేపల్లిలోని సాయిబాబా మందిరం నుండి నిర్వహించబడుతుంనది, ఈ ఊరేగింపు కార్యక్రమంలో ప్రతి గ్రామం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా తెలిపారు.






# సిసిఐ కేంద్రంలో రెండు రోజులు పత్తి కొనుగోలు నిలిపివేత

**కారేపలి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** పత్తి కొనుగోలు నిలువలు భారీగా ఉండడంతో కారేపల్లి మండల కేంద్రంలోని సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంలో 2రోజుల పాటు పత్తి కొనుగోలు నిలిపేస్తున్నట్లు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్‌కుమార్ తెలిపారు. కారేపల్లిలో మంగళవారం ఆయేన మాట్లాడుతూ..... జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు నిల్వలు భారీ సంఖ్యలో ఉండటంతో బుధ, గురువారం పత్తి కొనుగోలు నిలిపేస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించాలని, తిరిగి శుక్రవారం నుండి కొనుగోలు ప్రారంభిస్తామన్నారు.



# బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం



**కారేపల్లి,డిసెంబర్ 26, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం జరిగిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు, తొడిదలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన శంకర్, సర్పంచ్ బానోత్ కుమార్‌లు అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సోమవారం రాత్రి మండల పరిధిలోని తోడిదలగూడెం గ్రామంలోని సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న క్రైస్త్రవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇదే పందాల కొనసాగించి ప్రజల మెప్పు పొందాలని కోరారు. అనంతరం స్దానిక క్రైస్త్రవ సహోదరీమణులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం స్దానిక సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులకు క్రైస్త్రవ సంఘ పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జక్కుల సర్వేశ్వరరావు, తొడితలగూడెం గ్రామ క్రైస్త్రవ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 28 నుండి జనవరి 6వరకు గ్రామ సభలు

**కారేపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ప్రజలకు చెరువుగా ప్రజా పరిపాలన అందించి, 6గ్యారంటీలను సమర్ధవంతంగా అమలు చేయడం కోసం ప్రజాపాలన పేరుతో ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ పేర్కొన్నారు. కారేపల్లిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.... వైరా నియోజకవర్గం కారేపల్లి మండల పరిధిలో ఈ నెల 28 నుండి జనవరి 6వరకు 5మండలాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 6గ్యారంటిలకు సంబందించి ప్రజల నుండి గ్రామ వార్డు సభల్లో ధరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. నియోజకవర్గానికి ప్రత్యేక అధికారి ఉండనుండగా, ఎమ్మార్వో, ఎంపీడీవో మండలానికి బాధ్యత వహిస్తారన్నారు. దిగువ స్దాయిలో సిబ్బందిని నియమించనున్నారు. సభలు విజయవంతం కోసం అధికారులు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.



# సింగరేణిలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

## నేడు గుర్తింపు సంఘాన్ని ఎన్నుకోనున్న 39 వేల మంది కార్మికులు
## పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీస్ భద్రతా



*సత్తుపల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త:*

నేడు సింగరేణిలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ ఏర్పాట్లను అ ధికారులు పూర్తి చేశారు. గత వారం రోజుల నుండి సింగరేణి వ్యాప్తంగా అన్న బొగ్గు గనులలో 13 కార్మిక సంఘాల నాయకులు వారి వారి సంఘం ఎన్నికల్లో విజయం సాధించుకోవడానికి విస్తృతంగా ప్రచారం చేశారు.కార్మిక సంఘాల ఎన్నికలను ఇటీవల జరిగిన జనరల్ ఎన్నికల్లో ప్రచారం జరిగినట్లుగా అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, సిపిఐ, ఎంఎల్ ప్రజా పంథా తదితర పార్టీలకు చెందిన నాయకులు బొగ్గు గనులలో గేటు మీటింగ్‌ల పేరుతో విస్తృత ప్రచారాలు నిర్వహించారు.ఐఎన్‌టియసి సంఘం తరుపున సత్తుపల్లిలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లతో పాటు ఆ పార్టీ ప్రముఖులు ఐఎన్‌టియుసి సంఘం గెలుపు కోసం ప్రచారం నిర్వహించగా, ఏఐటియుసి సంఘం తరుపున సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, సీపీఐ నేతలు షేక్ షాబీర్‌పాషా, సింగ్ నర్సింహారావు, దండు ఆదినారాయణలు ఆసంఘం గనులలో విస్తృత ప్రచారం చేశారు సీఐటియు తరుపున ఆ పార్టీ నాయకులు ప్రచారం చేయడం జరిగింది. 11ఏరియాలలో బుధవారం ఉదయం 7. గంటల నుండి సాయంత్రం 5. గంటల వరకు రహస్య బ్యాలెట్ పత్రం ద్వారా జరిగే ఎన్నికల్లో 39 వేల 773 మంది కార్మికులు తమ ఓటు హక్కు ద్వారా గుర్తింపు కార్మిక సంఘాన్ని ఎన్నుకోనున్నారు. సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ,

సమంతా కంపెనీలలో 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సింగరేణి ప్రాజెక్టు అధికారులు ఎస్. వెంకటాచారి, ఎంవి నర్సింహారావులు తెలిపారు. సత్తుపల్లి ప్రాంతంలో ఏర్పాటు చేసిన 3 కేంద్రాలలో 991 మంది కార్మికులు ఉన్నారు. వీరి కోసం అధికారులు జేవీఆర్ ఓసీలో ఏర్పాటు చేసిన బూత్‌లో 614 మంది కార్మికులు, కిష్టారం ఓసీ బూత్‌లో 137 మంది కార్మికులు సమంతా కంపెనీలో ఏర్పాటు చేసిన బూత్‌లో 240 మంది కార్మికుల చొప్పున తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఒకొక్క బూత్‌లో పీవో, ఏపీవోలు మరియు ఐదుగురు సిబ్బంది చొప్పున 3 బూత్‌లలో 15 మంది పోలింగ్ సిబ్బందిని ఏర్పాఉ చేశారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను గట్టి పోలీస్ భద్రత మధ్య కొత్తగూడెం సింగరేణి కార్యాలయానికి తరలించనున్నారు. ఓట్ల లెక్కింపు రాత్రి 7 గంటల నుండి ప్రారంభించనున్నారు. ఫలితాలు అదే రాత్రికి ఏ సంఘం మెజార్టీ సాధించనుందో తేలనుంది.

***పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ భద్రత :***

సింగరేణి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సత్తుపల్లిలోని అధికారులు ఏర్పాటు చేసిన జేవీఆర్, కిష్టారం, సమంతాలో పోలింగ్ బూత్‌ల వద్ద కల్లూరు ఏసిపి బొజ్జా రామనుజం ఆధ్వర్యంలో సత్తుపల్లి టౌన్, రూరల్ సీఐలు జె. మోహన్‌బాబు, సిఐ సీహెచ్. హనోక్, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు, పోలీస్ సిబ్బందితో గట్టి భద్రతా ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ ఏర్పాటు చేశారు.




## రైతు బంధు వెంటనే విడుదల చేయాలి



*పెనుబల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు బంధును వెంటనే విడుదల చేయాలని, అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, సన్న, చిన్నకారు రైతులకు ఋణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా సభ్యులు సిపిఎం కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ వియం. బంజర్ తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన సిపిఎం ఆఫీస్‌లో జరిగిన గ్రామశాఖ సమావేశంలో చలమాల మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, పేదలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వాళ్ళందరికీ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలతో పాటు వారి పేరుతో రూ. 5 లక్షలు, రేషన్ కార్డులేని వారందరికీ తెల్లరేషన్ కార్డు వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, పార్టీ మండల నాయకులు నల్లమల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, మేకల బాజి, సి. వెంకటేశ్వరరావు, సండే సత్యం, మిట్టపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఎత్తుకున్న ఎమ్మెల్యే రాగమయి



*తల్లాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందనటానికి మంగళవారం ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవటంలో అర్ధమవుతోంది. వివరాల్లోకి వెళితే.. కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్డే రామారావు కుమార్తె వైరాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పండంటి బిడ్డకు జన్మనివ్వగా విషయం తెలిసిన వెంటనే సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆసుపత్రికి వెళ్ళి వైద్యులను సంప్రదించడంతో పాటు చిన్నారిని ఎత్తుకుని ఆశ్యర్యానికి గురిచేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పగడాల లచ్చిరెడ్డి, తల్లాడ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రామిరెడ్డి తదితరులున్నారు.

## తుమ్మలను కలిసిన బుద్ది సాగర్



*తల్లాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

వెంగన్నపేటకు చెందిన మాజీ సర్పంచ్, నీటి సంఘం మాజీ అధ్యక్షులు అనుమోలు బుద్ది సాగర్ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిశారు. మంగళవారం ఖమ్మంలో స్వగృహానికి వెళ్ళి మండలంలోని సమస్యలను మంత్రికి వివరించారు. మంత్రిని శాలువాతో సత్కరించారు.

## నిరుపేదలకు దుస్తులు, రగ్గులు పంపిణి



*తల్లాడ, డిసెంబర్ 26, ప్రభాతవార్త*

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురంకు చెందిన మూకర మనీషా పుట్టిన రోజు సందర్భంగా 50 మంది నిరుపేదలకు తండ్రి మూకర ప్రసాద్‌తో కలిసి దుస్తులు, రగ్గులు పంపిణీ చేశారు. మంగళవారం మనీషా కుటుంబ సభ్యులతో కలిసి పేదలకు దుస్తులు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ పేదలకు సేవ చేయటంలోనే ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు తమ జన్మ దినాల సమయంలో వృధాగా ఖర్చు పెట్టకుండా పేదలకు సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూకర జయరాజు తదితరులున్నారు.

## ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు చార్డు సంస్థ అధ్యక్షులు సామల బాబు ఎంపిక

*కామేపల్లి, డిసెంబర్ 26 ప్రభాతవార్త :*

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2023కు చార్డు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సామల బాబు ఎంపికైయ్యారు. హరిచంద్రాపురం కేంద్రంగా బాబు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.వారి కార్యక్రమాలను గుర్తించి సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపిక చేశారు.జనవరి 17 నుండి 20 వరకు హర్యాన రాష్ట్రంలోని ఎన్‌సిఆర్ బయోటిక్ సైన్స్ కల్చర్ ఫరీదాబాద్‌లో ఫెస్టివల్ జరగనుంది.ఈ ఫెస్టివల్‌లో భారత ప్రధాని నరేంద్రమోడీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు.సైన్స్ అండ్ టెక్నాలజీ పబ్లిక్ అవుట్ రిచ్ ఇన్ అమెరిట్ కాల్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెస్టివల్ జరుగుతుంది.నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు చార్డ్ సంస్థ అధ్యక్షులు సామల బాబు ఎంపిక కావడం పట్ల కామేపల్లి మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, రైతులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులు, సామాజిక కార్యకర్తలు, రాజకీయ పక్షాల శ్రేణులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.వారి కృషికి గుర్తింపుగా అరుదైన ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు అవకాశం లభించడం అభినందనీయమ న్నారు.

## రామకృష్ణను పరామర్శించిన తుమ్మల యుగంధర్



*పెనుబల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త*


మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ నున్నా రామకృష్ణ మాతృమూర్తి కీ.శే. నున్నా లక్ష్మీదేవి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 108 కలశాలతో ప్రత్యేక పూజలు

*కల్లూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



పట్టణంలో గల శ్రీషిరిడి సాయి రామ జ్ఞాన మందిరం, దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పంచామృత అభిషేకములు, ఆలయ పూజారి ఎలమంచిలి మధసూదనాశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఉదయం గం. 9.00ల నుండి జరిగిన కార్యక్రమంలో 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, 108 మంది దంపతులతో దత్తాత్రేయస్వామి వారికి అభిషేకములు నిర్వహించారు. మధ్యాహ్నం గం. 1.00 సమయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రముఖులు పసుమర్తి చందర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, కొరకొప్పు బలరాం, గూగుల్ బావాజి, గార్లపాటి శ్రీనివాసరావు, బొగ్గవరపు మురళి, వాసాల తిరుపతయ్య, శొంఠి రాంబాబు, పుల్లారావు, హరి తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి



మరిపెడ,డిసెంబర్26,ప్రభాతవార్త

గత కొంతకాలం నుండి ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తూ జీవనం కొనసాగిస్తున్న రైతులకు పోడుభూముల పట్టాలు ఇవ్వాలని గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ కోరారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నా యన్నారు. అదేవిధంగా ఎస్సి,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు అర్హులకు సక్రమంగా అందేవిధంగా చూడాలన్నారు. పూర్వకాలం నుండి సాగు చేస్తున్న రైతులకు పోడుభూమి పట్టాలు ఇచ్చి పూర్తిస్థాయిలో హక్కులు కల్పించి రైతుబంధు, రైతుభీమా వర్తింపజేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు డి.రామ్మూర్తి, జి.లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.




## బడుగుల పక్షాన నిలిచేది ఎర్రజెండా

మరిపెడ,డిసెంబర్26,ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాలు, పేద ప్రజల పక్షాన నిలిచి ఎన్నో విరోచిత పోరాటాలు చేసి హక్కులను సాదింపజేసేదే సిపిఐ పార్టీ అని పార్టీ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహ ఆవరణం ఎదుట మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ 99వ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భావం నుండి నేటి వరకు 100సంవత్సరాలు కార్మిక, శ్రామిక ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేసిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు ఓ యుద్ధ సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్‌రషీద్, పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, వెంకన్న, సిఐటియు నాయకులు నారాయణ, అంజి, శ్రీను, రమేష్, యుగందర్, సైదులు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## చిన్నఅరుణాచలంలో ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న చిన్న అరుణాచల క్షేత్రంలో బుధవారం ఉదయం శివముక్కోటి అరుణాలేశ్వరుడు ఉద్భవించిన సందర్భంగా ఉత్తరద్వారం గుండా అరుణాచలేశ్వర స్వామి వారి దర్శనం భక్తులకు కలిగేలా ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. శివముక్కోటి సందర్భంగా బుధవారం తెల్లవారుజామున 4 గంటల నుండి ఉదయం 10.30 గంటల వరకు చిన్నఅరుణాచల క్షేత్రంలో స్వామి వారు ఆదిశేషవాహనంపై ఉత్తరద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్నారని, కావున భక్తులందరూ స్వామివారిని ఉత్తరద్వారంలో దర్శనమిచ్చే స్వామివారిని దర్శించుకుని స్వామి వారి కృపాకటాక్షలు పొందగలరని ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి తెలిపారు. ఇదిలా ఉండగా మంగళవారం చిన్నఅరుణాలక్షేత్రంలో స్వామి వారు అర్ధనారేశ్వర స్వామిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనేకమంది భక్తులు అర్ధనారీశ్వర అవతారంలో ఉన్న అరుణాలేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సాయిమందిరంలోఎమ్మెల్యే దంపతులు

మహబూబాబాద్, డిసెంబర్26, ప్రభాతవార్త

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సాయిబాబా ఆలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఉమ దంపతులు మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులతో నా గెలుపు సుగమం అయిందన్నారు. మీరు చూపిన ప్రేమా అభిమానాలు ఎన్నటికి మరిచిపోనని ఎల్లప్పుడు మీ మధ్యలోనే ఉంటూ ప్రజా సేవ చేయడానికి ముందుంటానని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హైలెవల్ బ్రిడ్జినిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

గార్ల, డిసెంబర్26 ప్రభాతవార్త:

మండల పరిధి రాంపురం సమీపం లోని పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మండల వైస్‌ఎంపిపి, సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాంపురం పంచాయితీ సర్పంచ్ గుగులోత్ తారాబాయిలతో కలిసి కొత్తగూడ మండల పర్యటనకు వచ్చిన పంచాయితీరాజ్ శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్కను కలుసుకొని బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించాలని వినతిపత్రం అందించారు. ఎన్నో యేండ్ల తరబడి నుండి రాంపురం, మద్దివంచ పంచాయితీ పరిధి గ్రామాల గిరిజన, గిరిజనేతర ప్రజలకు మండలానికి సరియైన రహదారి మార్గం లేదన్నారు. నిర్మించిన చెక్‌డ్యాం వర్షాకాలంలో చెక్‌డ్యాం మీదుగా పాఖాలయేటి వరదప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయి అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్యం అందడానికి మండల, పట్టణాలకు వెళ్ళాడానికి సక్రమమైన దారిలేక సమయానికి వైద్యం అందక ఎన్నో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని, చెక్‌డ్యాం మీదుగా రాకపోకలతో వరదనీటిలో చిక్కుకొని అదృష్టవశాత్తు ప్రాణాపాయం నుండి బయటపడిన, కొట్టుకపోయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. గతప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణం కోసం అంచనాలు వేసి శంఖుస్థాపనలతో ముగించారని, నూతన కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలోనైనా బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈకార్యక్రమంలో పార్టి మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయకార్యదర్శి రాగంరమేష్, దార్ల నాగేష్, మాగం లోకేష్, కట్టెబోయిన పిచ్చయ్య, తదితరులున్నారు.



## ఎమ్మెల్యేను కలసిన 34వ వార్డు నాయకులు



మహబూబాబాద్,డిసెంబర్26,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌ను క్యాంపు కార్యాలయంలో మంగళవారం 34వ వార్డు నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో ఎం.డి అరుణ్, ఆర్.నర్సింహరావు, బి.వేణుగోపాల్, జె.శ్రీనివాస్, కె.వెంకన్న, బి.కామేశ్వర్‌రావు, ఎస్.శ్రీనివాస్, ఎన్.వెంకటేశ్వర్లు, టి.రవి ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలసి ముదిరాజ్ సంఘం నాయకులు



సీరోలు,డిసెంబర్26,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌ను మండలంలోని మన్నెగూడెం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రామనబోయిన వీరబాబు, సభ్యుడు పాశబోయిన రమేష్, ఇతర సంఘం సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్‌సంఘం అభివృద్ధికి సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు.

## భానుడి కిరణాలకు అడ్డుపడుతున్న పొగమంచు

నల్లబెల్లి, డిసెంబర్ 26, ప్రభాతవార్త

గత నాలుగు రోజులుగా తెల్లవారు జామున నాలుగు గంటల నుండి ఉదయం 10 - 10:30 గంటల వరకు మంచు కురుస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ రకాల వాహనదారులకు పాదాచారులకు రహదారి కనిపించకపోవడంతో ఉదయం వేళ సైతం వాహన లైట్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడి ప్రమాదాలు జరిగే విధంగా మంచు కురుస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క బానుడి కిరణాలకు మంచుపొగ అడ్డుగా మారి ప్రతి చోట చీకటి మయంగా ఉండడం నెలకొంది. ఊటి, కొడైకెనాల్, డిల్లీ లాంటి ప్రాంతాలలో నిత్యం కురిసే మంచు వర్షాన్ని తలపించే విధంగా మంచు కురువడంతో వృద్దులు, చిన్నారులు భయబ్రాంతులకు గురవుతున్నారు. నల్లబెల్లి మండలంలో జాతీయ రహదారిపై వెళ్లే భారీతో పాటు మామూలు వాహనాలు సైతం వేగాన్ని తగ్గించి నడపాల్సిన పరిస్థితి నెలకొంది. పొగ మంచు పూర్తిగా కప్పబడి కురువడంతో వాహనాల లైట్లు వేసిన ఫలితం లేకుండా పోయిందని వాహన డ్రైవర్లు పేర్కొంటున్నారు. మూల మలుపుల వద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 రోజుల నుండి రోజు రోజుకు వాతావరణంలోని ఉష్ణోగ్రత్తలు తగ్గిపోవడంతో ప్రజలు చలి, పులి అంటూ బయటికి వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. వివిధ పనులతో పాటు ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు సైతం వారి కర్తవ్యం నిర్వాహణకు వెళ్లాలంటే ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొన్ని చోట్ల ఇటీవల పొగ మంచుతో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చూస్తున్నాము. ఏదేమైనప్పటికి ప్రకృతి తల్లి కనుకరించి ఈ పొగ మంచు, మంచు వర్షం నుండి ప్రజలను కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

# ప్రజాపాలనలో గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- షెడ్యూల్ తయారు చేయాలని ఆదేశించిన కలెక్టర్**
**- గ్రామసభలకు అధికారులు సమయ పాలన పాటించాలి**
**- రెండు షిఫ్టుల్లో గ్రామసభలు నిర్వహణ జరగాలి**
**- అన్ని గ్రామసభల వద్ద గట్టి బందోబస్తు : జిల్లా ఎస్పీ వినీత్**



**కొత్తగూడెం, డిసెంబర్ 26 – ప్రభాతవార్త:**

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు షెడ్యూల్‌ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. మంగళవారం ఖమ్మం ఐడీవోసీ కార్యాలయంలో డీసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు జరిగే ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ, వార్డు సభల నిర్వహణపై పంచాయతీరాజ్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షించారు. మహాలక్ష్మీ, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో టీములు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని, 27వ తేదీ వరకు అన్ని గృహాలకు ప్రజాపాలన ధరఖాస్తులు అందజేయాలని అన్నారు. లబ్దిదారులు ముందుగానే ధరఖాస్తు నింపుకొని గ్రామసభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ధరఖాస్తు నింపేందుకు హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటర్లలో మహిళలకు, వయోవృద్దులకు, దివ్యాంగులకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలకు పరిపాలన చేరువ చేయడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు రాకుండా సజావుగా నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు (డిసెంబర్ 31, జనవరి 1 మినహా) అన్ని కార్యాలయ పనిదినాల్లో జిల్లాలోని ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో, ప్రతీ వార్డులో సభ నిర్వహించి ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ప్రతీ మండలం పరిధిలో తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతీ బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున ఉదయం 8 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు, మద్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షిఫ్టుల్లో గ్రామసభలు నిర్వహించి ప్రరజల నుంచి ధరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ప్రజాపాలన సభలలో పాల్గొనే సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. మహాలక్ష్మీ, రైతుభరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలకు సంబంధించి ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రతీ గ్రామానికి ధరఖాస్తులు ఒకరోజు ముందుగానే అందజేయాలని, గ్రామ ప్రజలకు ముందుగానే ధరఖాస్తులు ఇస్తే వారు ధరఖాస్తులు ముందుగానే నింపుకొని గ్రామసభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాలు, మెప్మా సంఘాల వారు



నిరక్షరాస్యులకు సహకరించాలని అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... నియోజకవర్గ స్థాయిలో డీఎస్పీ, మున్సిపల్ స్థాయిలో సీఐ, గ్రామస్థాయిలో ఎస్సైలు బందోబస్తు నిర్వహిస్తారని అన్నారు. ధరఖాస్తు ఇవ్వడంలో కౌంటర్లు వద్ద రదీనద నియంత్రణ చర్యలు చేపట్టాలని అన్నారు. రద్దీ ఉంటే ముందుస్తుగా టోకెన్లు జారీ చేయాలని, ప్రజాపాలన గ్రామసభ నిర్వహించే ప్రదేశం, సమయం, వివరాలు ముందస్తుగా ప్రచారం చేయాలని అన్నారు. గ్రామసభ నిర్వహణ సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్, ఖమ్మం స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ సురభి, కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, మధుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం పలికిన జిల్లా కలెక్టర్

**కొత్తగూడెం, డిసెంబర్ 26 – ప్రభాతవార్త:**





ప్రజాపాలనపై ఖమ్మం ఐడీవోసీలో జరిగే సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రులకు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల స్వాగతం పలికారు.

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు పుష్ప గుచ్చాలు అందజేశారు.



## సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ

**కొత్తగూడెం, డిసెంబర్ 26 – ప్రభాతవార్త:**

సింగరేణిలో బుధవారం జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రిని సిబ్బందికి మంగళవారం పంపిణీ చేశారు. అన్ని ఏరియాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా బ్యాలెట్‌బాక్సులు, బ్యాలెట్ పత్రాలతో పాటు కావాల్సిన అన్ని సామాగ్రిని అందించారు. పోలింగ్ సామాగ్రిని అందుకున్న సిబ్బంది అన్ని సరిగా ఉన్నాయా లేదా అని మరోసారి చెక్ చేసుకొని పోలింగ్ కేంద్రాలకు బయల్దేరారు. సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ మెటీరియల్‌తో సిబ్బంది తరలి వెళ్లారు. బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరగనుంది.

## ఏఐటీయూసీ గెలుపుతోనే సింగరేణికి, కార్మిక వర్గానికి మనుగడ

**- సర్కార్, యాజమాన్య తొత్తు సంఘాలు సింగరేణికి ప్రమాదకరం**
**- ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం**



**కొత్తగూడెం, డిసెంబర్ 26 – ప్రభాతవార్త:**

గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపిస్తేనే సింగరేణి సంస్థకు, కార్మిక వర్గానికి మనుగడ ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సీపీఐ జిల్లాకార్యాలయం శేషగిరి భవన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం 99వ వ్యవస్థాపక దినోత్సవ కేక్‌ను కట్ చేసిన అనంతరం జరిగిన సదస్సులో సాబీర్‌పాషా మాట్లాడారు. ఇటీవల కాలం వరకు సర్కార్ సంఘం పాలన పైరవీలతోనే సాగిందని, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెట్టడమే సర్కార్ సంఘాలు పనిగా పెట్టుకుంటాయని, ఇలాంటి సంఘాలు సంస్థకు, కార్మికుల మనుగడకు ప్రమాదకరమని అన్నారు. ఇలాంటి పరిస్థితిలో కార్మికుల పక్షం వహించేఉ ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు. ఈ కారర్యక్రమంలో బందెల నర్సయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగా వెంకట్, భూక్యా శ్రీనివాస్, ఫహీమ్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.